VISALAANDHRA, VIJAYAWADA-4, Phone. 376 *** Regd No. H- 203

'విశాలాంధ్ర'
చందా వివరాలు

| | | ఏజంటుద్వారా | | పోస్టుద్వారా |
|---|---|---|---|---|
| సంవత్సరం | ,, | 28 00 | ,, | 30 00 |
| ఆరు మాసాలు | ,, | 14.00 | ,, | 15.00 |
| మూడు మాసాలు | ,, | 7 00 | ,, | 7 75 |
| ఒక మాసం | ,, | 2 40 | ,, | 2.60 |

# విశాలాంధ్ర

701782

సంపుటి 14 సంచిక 178 ] విజయవాడ • 12-9-1964 శనివారం [ 4 పేజీలు 7 పై

అశోకా శాండల్ పౌడర్
ఫేస్ – టాల్కం – ఆల్ పర్పస్ పౌడర్లు
శ్రేష్ఠమైన మైసూరుచందనముతో తయారుచేయబడినవి వీటిని వుపయోగించిన, దినమంతయూ దేహమును చల్లగా నుంచి. వేసవి రానం తెలియనివ్వదు. ముఖ్యంగా మొటిమలు, చెమటగుల్లలు, వగైరా చర్మవ్యాధులను ఉపశమింపచేయును.
విజయా కెమికల్స్,
మద్రాసు-7.

# సామాన్య ప్రజలను అధోగతి పాల్జేస్తున్న ప్రభుత్వ విధానాలు

## లోక్‌సభలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించుతూ శ్రీ ఎస్. సి. ఛటర్జీ నిశిత విమర్శ

సన్యాల్ హత్య కేసు:

## "ప్రధాన నిందితుడు" పోలీసులకు వశం

### దొంగతనం కోసం ఈ హత్య జరిగినట్లు పోలీసు అధికారుల కథనం

### అయితే హంతకులేమీ పట్టుకుపోలేదట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

**భారత ప్రభుత్వ న్యాయవాది శ్రీ హెచ్. ఎన్. సన్యాల్ హత్య కేసులో "ప్రధాన నిందితుడు" నిన్న పోలీసులకు వశమయ్యాడు.**

శ్రీ సన్యాల్ హత్య ఎంత విచిత్రంగా జరిగిందో, అంతే విచిత్రంగా ఈ కేసులోని "ప్రధాన నిందితుడు" పోలీసులకు దొరికిపోయాడు.

ఈ "ప్రధాన నిందితుడు" తన గ్రామానికి చెందిన మరొక వ్యక్తితో కలసి, హోమ్ మంత్రి శ్రీనందా యింటికి వచ్చాడు. "ప్రధాన నిందితుడు" మాత్రం హోమ్ మంత్రి నందాను కలుసుకోలేదటగాని, అతనితో పాటు వచ్చిన తోటి గ్రామస్తుడు హోమ్ మంత్రిని కలుసుకొని, విషయాలుచెప్పగా, శ్రీ నందా వెంటనే డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు ఫోన్ చేసి, "ప్రధాననిందితుణ్ణి" ఆయనకు అప్పగించారట.

ఆ గ్రామస్తుడు "ప్రధాన నిందితుణ్ణి" ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో కలుసుకొన్నాడట. ఆ తరుణంలో నిందితుడు బొంబాయికి పారిపోవాలని యోచిస్తున్నాడని, దానిపై ఆ గ్రామస్తుడు 'ప్రధాన నిందితుడి'కి నచ్చజెప్పి శ్రీ నందా గృహానికి తీసుకొచ్చాడని పోలీసులు అంటున్నారు.

ఈ హత్యకు సంబంధించిన 'క్లూ' లన్నీ తమకు దొరికి పోయాయని డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎమ్. ఏ సింగ్ నిన్న పత్రికలవారికి తెలిపారు.

శ్రీ హెచ్. ఎన్. సన్యాల్ ఇంటిలో నౌకరుగా పనిచేస్తున్న హరి అనే 24 సంవత్సరాల యువకుడు నిన్న పోలీసులకు వాఙ్మూల మిస్తూ, హంతకులు ఇల్లోకి చొరబడడానికి వీలుగా తానే దొడ్డిగుమ్మం తలుపులు తెరిచినట్లు చెప్పాడు.

హరి గత పదిహేను రోజులుగా శ్రీ సన్యాల్ యింటిలోని నౌకర్లు నివసించే యిండ్లో వుంటూ వచ్చాడని, శ్రీ సన్యాల్ హత్య జరిగిన అనంతరం అతను పరారీకాగా, పోలీసులు యు.పి. లోని మీరట్ జిల్లాలోని అతని స్వగ్రామంవెళ్ళి అతని యింటిపై దాడిచేయగా అక్కడ పట్టుబడ్డాడని పోలీసులు చెబుతున్నారు.

ఈ హత్యకేసుకు సంబంధించిన నేరస్థు లందరి భోగట్టాను అతను పూర్తిగా పోలీసులకు తెలిపాడట.

### ఈ హత్యకు, రాజకీయాలకు సంబంధం లేదా?

ఈ హత్య కేవలం డబ్బు అపహరించడం కోసమే జరిగినట్లు పోలీసులు చిత్రిస్తున్నారు.

శ్రీ సన్యాల్ పడకగదిలోని అల్మారాలోని వివిధ కేసులకు సంబంధించిన అధికారపత్రాలన్నీ భద్రంగానేవున్నవని పోలీసులు అంటున్నారు. అయితే, డబ్బుకోసం ఈహత్య జరిపిన హంతకులు సన్యాల్ ఇంట్లోనుంచి ఏమీ దొంగిలించుకు పోలేదనికూడా పోలీసు అధికారులు అంటున్నారు.

ఈ కేసులోని మిగతా నిందితులనుకూడా ఈ సాయంత్రంలోగా పట్టివేయగలమని పోలీస్ అధికారులు చెబుతున్నారు.

## కలకత్తా షేర్‌మార్కెట్లో ధరల తగ్గుదల

### ప్రత్యక్షపన్నుల సవరణ బిల్లు దృష్ట్యా

కలకత్తా, సెప్టెంబరు 10

ప్రత్యక్ష పన్నుల చట్టం సవరణబిల్లు పార్లమెంటులో ప్రవేశ పెడుతున్న వార్తతో ఇక్కడ షేర్ మార్కెట్‌లో ధరలు ఒక్కుమ్మడిగా పడిపోయాయి. 'ఆస్తి' నిర్వచనం క్రిందకు వాటాలుకూడా వస్తాయా? లేదా అనే వివరణ లేకపోవడంవలన, రు 50 వేలకు మించిన ఆస్తి బదిలీలపై విధించిన కొన్ని అవరోధాల దృష్ట్యా వ్యాపించిన గందరగోళంతో ఈ విధంగా తగ్గాయి.

## భారతీయ సాంకేతిక సిబ్బందికి రష్యన్ నిపుణుల శిక్షణ

### రాజ్యసభలో సంజీవరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

నిర్మించనున్న బొకారో ఉక్కుకర్మాగారంలోని భారతీయ సాంకేతిక సిబ్బందికి, శిక్షణ ప్రోత్సాహం నిస్తూ సహాయపడవలసిందిగా రష్యన్ మిత్రులను భారత ప్రభుత్వం కోరుతుందని కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డి నేడు రాజ్యసభలో అన్నారు.

బొకారో పథకాన్ని రూపొందించటంలో గాని, నిర్వహణలోగాని, భారతీయులకు ఎట్టి సంబంధంలేకుండా సోవియట్ నిపుణులకే పూర్తి బాధ్యతలు అప్పగించబడినవా అని శ్రీ యం. యస్. గురుపాదస్వామి ప్రశ్నించగా శ్రీ సంజీవరెడ్డి సమాధానం చెపుతూ గతంలో అమలు జరుపబడిన భిలాయ్ వంటి పథకాలలో సైతం భారతీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, అయితే కొంతమంది రష్యన్ ఉన్నత సాంకేతిక నిపుణులు భారతీయులకు సహాయం చేయటం జరుగుతూ వుండేదని అన్నారు. శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు సమాధానమిస్తూ బొకారో ప్రాంతంలో పట్టణ నిర్మాణం ప్రారంభమైందన్నారు.

బొకారో ఉక్కు కర్మాగారం స్థాపించటం విషయమై క్రిందటి నెలనుండి రష్యన్ సాంకేతిక నిపుణుల బృందం ఇక్కడ విపులమైన సాంకేతిక చర్చలు సాగిస్తున్నారు.

ఇతర ఉక్కు కర్మాగారాలలో పనిచేస్తున్న అదనపు సిబ్బందికి బొకారోలో ఉద్యోగ సదుపాయాలు చేయబడతాయని మంత్రి వెల్లడించారు. కర్మాగార నిర్మాణం ప్రారంభమై పనిసాగేకొలది క్రమంగా పెక్కుమందికి ఈ పథకంక్రింద ఉద్యోగాలు ఇవ్వబడతాయని శ్రీ సంజీవరెడ్డి తెల్పారు.

* * *

క్యూబాతో రాయబార సంబంధాలు తెంచుకొనేటందుకు ఉరుగ్వే ప్రభుత్వం నిశ్చయించుకొంది.

## కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గ సమావేశంప్రారంభం

### దక్షిణాఫ్రికా పరిస్థితిపై జాతీయనాయకుల వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

**భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది ఈ సమావేశం 6 రోజులపాటు జరుగుతుంది.**

నేటి సమావేశానికి దక్షిణాఫ్రికా జాతీయ కాంగ్రెస్ నాయకుడు యూసుఫ్‌దాదూ, ఆదేశానికి చెందిన మరో కార్మిక నాయకుడు జె. బి. మార్క్స్ వచ్చారు. వారు తమ దేశంలోని రాజకీయ పరిస్థితులను కార్యవర్గ సభ్యులకు వివరించి, తమ ఉద్యమం పట్ల సంఘీభావాన్ని వ్యక్తం చేయవలసిందిగా కోరారు.

రేపటి నుండి పార్లమెంటులో చర్చకు రానున్న అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన అంశాలను కూడా కార్యవర్గ సభ్యులు పార్లమెంటులోని కమ్యూనిస్టుల గ్రూపు సభ్యులతో చర్చించారు.

క్రిందటి నెలలో దేశవ్యాపితంగా జరిగిన మహాసత్యాగ్రహాన్ని కేంద్ర కార్యవర్గం సమీక్షిస్తుంది ఆహారం, ధరలు సమస్యలపై భవిష్యత్తులో తీసుకోవలసిన కార్యవిధానాన్ని గురించి కూడ ఈ సమావేశం చర్చిస్తుంది.

కేరళలో జరుగబోయే ఎన్నికలు, ఎన్నికలలో పోటీపార్టీ వైఖరి, నవంబరులో బొంబాయిలో జరిగే పార్టీ 7 వ మహాసభ సన్నాహాలపైనకార్యవర్గంచర్చలు జరుపుతుంది

పామిరో టోగ్లియాటీ, మారిస్‌థోరే, బెంజిమిన్ డేవిడ్, ఎలిజబెత్ గర్లేప్లిన్ మరణాలకు సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కార్యవర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

## సింగపూర్‌లో వామపక్ష పార్టీలపై దాడి

### పోలీసులచే

సింగపూర్, సెప్టెంబరు 11

మలేషియా వ్యతిరేక బారిసన్ సోషలిస్టు పార్టీతోసహా అనేక వామపక్షపార్టీల కార్యాలయాలపై నేటి ఉదయం పోలీసులు దాడిజరిపి 40 మందిని అరెస్టు చేశారు.

కార్యాలయంలో ఉన్న డాక్యుమెంట్లను, పుస్తకాలను పోలీసులు స్వాధీనపరచుకొన్నారు.

అరెస్టు చేయబడిన వ్యక్తులు ఏ పార్టీకి చెందినవారో ఇంకా తెలియలేదు.

ఫెడరల్‌ప్రభుత్వానికివ్యతిరేకంగానూ, ప్రభుత్వ యుద్ధోన్మాద వైఖరిని ఖండిస్తూ ఈ మధ్యన బారిసాన్ సోషలిస్టులు పెద్ద ఉద్యమాన్ని ఆరంభించినట్లుగా పరిశీలకులు చెపుతున్నారు.

## లక్షటన్నుల దుక్క ఇనుము దిగుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

1964 సంవత్సరాంతానికి లక్ష టన్నుల దుక్క ఇనుమును దఫాలవారీగా దిగుమతిచేసుకొటానికి ఒప్పందం కుదుర్చుకోటం జరిగిందని శ్రీ దయాభాయ్ పటేల్ ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు రాజ్యసభలో వెల్లడించారు.

## తీర్మానానికి స్వతంత్రపార్టీ మినహా మిగిలిన ప్రతిపక్షాల తోడ్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

**దేశంలో సామాన్య మానవునిస్థితి నానాటికి అధోగతి పాలవుతున్నందుకు కేంద్ర మంత్రివర్గంపై అవిశ్వాసం ప్రకటించుతూ ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎన్ సి ఛటర్జీ నేడు లోక్‌సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు తీర్మానాన్ని స్వతంత్రపార్టీ మినహా అన్ని ప్రతిపక్షాలు బలపరుస్తున్నాయి.**

అనేక రంగాలలో ప్రభుత్వం విఫలమైనందుకు శ్రీ ఛటర్జీ ఖండించారు.

'మేము ఈ తీర్మానాన్ని గత్యంతరం లేక ప్రతిపాదించుతున్నాం. ఎందుకంటే దేశంలో సామాన్య మానవుని పరిస్థితి నానాటికి అధోగతిపాలవుతూంది. సాంఘిక రాజకీయ, ఆర్థిక తదితరరంగాలలో తీవ్రసంక్షోభం వ్యాపించింది.

నిన్న ఆహార సమస్యపై చర్చ ముగిసింది. ప్రభుత్వ విధానానికి మెజారిటీ లభించిందనీ భరోసాతో ఉంటే ఏమీ లాభం లేదు బియ్యం, గోధుమ, పప్పులకు ధరలు నిర్ణయించే పద్ధతిని విరమించడానికి ఢిల్లీ టోకు వర్తక సంఘం నిన్ననే తీర్మానించింది.

ప్రభుత్వం అవలంబించిన వైఖరిఫలితంగా బడా వ్యాపార వర్గాలు తీసుకున్న వైఖరి యిది.

పరిస్థితి నానాటికి అధ్వాన్నమయిపోతూంది. మానవుని సహనానికి కూడా ఒక హద్దు అనేది ఉంటుందని ప్రభుత్వం గ్రహించాలి. ప్రభుత్వం అవలంబించుతున్న అవివేకమైన నిర్లక్ష్యం వల్ల ఉపేక్షాభావంవల్ల, పరిపాలనా యంత్రాంగం అసమర్థతవల్ల ప్రజలు చాలా ఘోరదుస్థితికి లోనవుతున్నాయి.

"పాలకపార్టీకి తరచు నిధుల రూపంలో పెద్దమొత్తాలను చెల్లిస్తున్నందుకుగాను, ప్రజాకంటకులయిన దొంగ వ్యాపారస్తులు, దొంగ నిల్వదారులు, అధిక లాభాపేక్షాపరులు, గుత్తాదారులు ఎట్టి నిర్బంధాలకు గురికాకుండా సంపూర్ణ స్వేచ్ఛను అనుభవిస్తున్నారు. (సిగ్గు సిగ్గు అని కమ్యూనిస్టు సభ్యులు అన్నారు.)

'నిజానికి బడా వ్యాపారస్తులు అనేకమంది పార్టీని శాసించే అగ్రనాయకులుగా కూడ తయారయ్యారు."

"దేశంలో అవినీతి పెచ్చుపెరిగిపోయింది. ఆ సమస్యను పరిష్కరించటానికి శ్రీ నందా కృషి చేస్తున్నప్పటికీ, సదాచార సమితిని కాంగ్రెసు ప్రభుత్వం తనకు సంబంధం లేనిదిగా చూడటం ప్రత్యేకంగా విశేషమైనది.

"పంజాబ్‌లో అవినీతి కలాపాలను శ్రీ ఎస్ ఆర్ దాస్ కమిషన్ వెల్లడించింది. ఇతర ప్రాంతాలలో కూడ మహామారిగా

(మిగతా 3 వ పేజీలో)

## సోవియట్ యూనియన్‌కు రాష్ట్రపతి ప్రయాణం

### తొమ్మిది రోజులపాటు సౌహార్ద పర్యటనకై

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

**భారత రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణ విమానంలో నేడుదయం మాస్కో బయలుదేరారు. వారు తొమ్మిది రోజులు సోవియట్ యూనియన్‌లో పర్యటిస్తారు.**

సోవియట్ యూనియన్‌నుంచి వారు సెప్టెంబరు 27 న తిరిగి వస్తారు. తిరుగు ప్రయాణంలో ఐర్లండు వెళ్ళి, అటునుంచి లండన్‌లో రెండురోజులు గడిపి ఢిల్లీవస్తారు.

రాష్ట్రపతికి పాలమ్ విమానాశ్రయంలో ప్రధాని శ్రీలాల్‌బహదూర్‌శాస్త్రి, హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా, ఇతర మంత్రులు, పార్లమెంటుసభ్యులు, దౌత్యవర్గాలు, ప్రభుత్వోన్నతోద్యోగులు వీడ్కోలు నిచ్చారు.

సోవియట్ యూనియన్‌కు లోగడ రెండుమార్లు వెళ్ళామని శ్రీ రాధాకృష్ణన్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో అన్నారు.

"అయితే ఐర్లండు నాకు కొత్త ఐరిష్ ప్రజలు ధీరులు, ఉదాత్తులున్నూ, స్వాతంత్ర్య సాధనకు సర్వస్వం ఒడ్డినవారూ వారికి జాతీయత ఒక ధర్మం. వారినోమాటు చూడాలి."

రాష్ట్రపతితో శ్రీమతి లక్ష్మీ మీనన్, శ్రీ యస్. దత్‌గార్లు వెడుతున్నారు.

### పి. టి. ఐ. మాస్కో విలేకరి వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబరు 10

రేపు మాస్కో వచ్చే భారత రాష్ట్రపతి రాధాకృష్ణన్, సోవియట్ ప్రజలలో భారత ప్రజలపట్ల ఉన్న అపూర్వమైన అప్యాయతను చూడగలుగుతారని మాస్కో పి.టి ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నాయకత్వాన ఇక్కడికి వచ్చిన ప్రతినిధివర్గం పట్ల సోవియట్ ప్రభుత్వం, ప్రజలు చూపుతున్న ఆదరం, అప్యాయత ఇందుకు నిదర్శనంగా పేర్కొన వచ్చునని ఆ విలేకరి వ్రాస్తున్నారు.

తమ ఆర్థిక వ్యవస్థను బలపరుచుకొని, స్వతంత్రాన్ని సుదృఢ మొనర్చుకోవాలనే భారత ప్రజల వాంఛపట్ల తమ స్నేహపూర్వ వైఖరిని సహకార ధోరణిని, ఇటీవల సోవియట్ నాయకులు మరింత ఎక్కువగా ప్రదర్శించుతున్నారని ఆయన తెలియజేస్తున్నారు.

ఆయన ఇంకా ఇలా రాస్తున్నారు:

తమ ప్రతినిధి వర్గానికి లభించిన ఆదరంతోపాటు, భారత రక్షణశక్తిని అభివృద్ధిచేసుకోవడానికి అడిగిన సహకారం ఇచ్చే విషయంలో సైతం సోవియట్ వైఖరి తమకు పూర్తి సంతృప్తి నిచ్చిందని భారత రక్షణ మంత్రి వై. బి. చావన్ నిన్న సాయంత్రం ఒక సన్మాన సభలో చెప్పారు.

ప్రధాని కృశ్చేవ్, సోవియట్ అధ్యక్షుడు అనస్టాస్ మికోయాన్లు రాధాకృష్ణన్‌కు విమానాశ్రయంలో స్వాగత మిస్తారు.

బల్గేరియా జాతీయవిముక్తి ఉత్సవాలలో పాల్గొనవలసివున్న ప్రధాని కృశ్చేవ్ రాష్ట్రపతికి స్వాగత మిచ్చేందుకు ఆగారు.

ఒక సన్నిహితమిత్ర దేశ అధిపతిగా వచ్చే రాధాకృష్ణన్‌కు ఘనస్వాగత మివ్వాలని ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు.

రష్యాలో భారత రాయబారిగా ఉండి, ఆ తర్వాత ఉపరాష్ట్రపతిగా ఒకసారి సోవియట్ పర్యటించిన రాధాకృష్ణన్, ఇటీవలి కాలంలో భారత-రష్యా మైత్రి ఎంత దృఢపడిందో తెలుసుకో గలుగుతారు.

రాధాకృష్ణన్‌తోపాటు, రష్యాలో ఇదివరకు భారత రాయబారులుగా పనిచేసిన శ్రీ యస్ దత్. కె. పి. యస్. మీనన్‌కూడా ఇదే సందర్భంలో మాస్కో వస్తున్నారు.

## భారత ప్రజల పట్ల రష్యా అప్యాయత

### రక్షణశాఖా మంత్రి శ్రీ చావన్ వెల్లడి

మాస్కో, సెప్టెంబరు 10

సోవియట్ దేశంలో ఎక్కడకు వెళ్ళినా భారత దేశంపట్ల, కీ॥ శే॥ ప్రధాని నెహ్రూపట్లనూ జరుగుతున్న అప్యాయత, ఉభయ దేశాలమధ్య నెలకొన్న గాఢమైన స్నేహానికి నిజమైన చిహ్నమని భారత రక్షణ మంత్రి శ్రీ వై. బి. చావన్ నిన్న యిక్కడ అన్నారు.

సోవియట్ రక్షణ మంత్రి మాలినోవస్కీ గౌరవార్థంచేసిన విందులో మాట్లాడుతూ శ్రీ చావన్ ఇంకా ఇలా అన్నారు:

"గత రెండు వారాలుగా నేను, నా సహచరులు మీ దేశంలో పర్యటించాం. మీరు మాకు యిస్తున్న ఆతిథ్యం, చూపిస్తున్న అప్యాయతలనుబట్టి మేము ఎక్కడో పరాయి దేశంలో ఉన్నట్లు అనుకోవడంలేదు, పురాతన స్నేహితుల మధ్య ఉన్నట్టుగానే భావించుతున్నాం.

మా దేశ రక్షణ పాటవాన్ని కొన్ని రంగాలలో బలపరచుకోడానికి మీదేశ సహాయాన్ని కోరడానికి మేము వచ్చాము, అతి ముఖ్యమైన ఆర్థిక రంగాలలోను, రక్షణ విషయాలలోను, భారత-సోవియట్ దేశాల సహకారం ఈనాడు కొత్తకాదు. భిలాయ్, బొకారో ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పడంలో సోవియట్ యిస్తున్న సహాయాన్ని భారత ప్రజలు ఎరుగుదురు.

మా దేశ సైనిక ప్రతినిధివర్గం కావాలని అడిగినదే తడవుగా మీరు చూపుతున్న సంసిద్ధత మాకు చాలాసంతోషాన్ని కల్గించుతూంది

నేను కేవలం మీ సహాయం అడగటానికే కాదు ఇక్కడకు వచ్చింది: సోవియట్ నాయకులను కలుసుకోడానికి 'సోవియట్ ఆర్థిక' సాంఘిక వ్యవస్థలతో పరిచయం ఏర్పాటు చేసుకోడానికి కూడా వచ్చాను.

మా దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న నా తరానికి చెందినవారం మీ మహత్తర వ్యవస్థకు పునాదివేసిన మహనీయుడు, మీ మహా నాయకుడు అయిన లెనిన్ రచనల పట్లకూడా ఎంతోగాఢమైన ఆసక్తికలిగిఉన్నాం.

నేను సోవియట్ రావడానికి మరో కారణం కూడా ఉంది. మా నాయకుడు కీ॥ శే॥ నెహ్రూ రూపొందించిన మా విదేశాంగ విధానంలో మీ ప్రభుత్వంతో, మీ ప్రజలతో స్నేహం ఒక ప్రధానమైన అంశం మేము ఈ విధానాన్నే కొనసాగించడానికి కృత నిశ్చ

( మిగతా 2 వ పేజీలో)

## సెప్టెంబరు 21 న కేంద్ర ప్రభుత్వోద్యోగుల దేశవ్యాపితప్రదర్శనలు

### అధికధరల అలవెన్సు విచారణ కమిషన్‌ను బహిష్కరించడానికి కూడా నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

**కేంద్ర ప్రభుత్వోద్యోగుల పనివారల సమాఖ్య జాతీయసమితి, ప్రభుత్వం నియమించిన అధిక ధరల ఎలవెన్సు పరిశీలన కమిషన్‌ను బహిష్కరించడానికి నిర్ణయించింది. సెప్టెంబరు 21వ తేదీన దేశవ్యాపిత నిరసన ప్రదర్శనలు జరపాలనికూడా నిర్ణయించారు.**

ఉద్యోగులకు ఎంత అధికధరల ఎలవెన్సు పెంచాలన్న సమస్య పరిశీలనకు ఏకవ్యక్తి కమిషన్‌ను లోగడ ప్రభుత్వం నియమించింది. ఉద్యోగాలసమాఖ్య జాతీయసమితి నేడిక్కడ సమావేశమై ఈ పై నిర్ణయం తీసుకొంది. సమాఖ్యకు 88 సంఘాలు అనుబంధించబడి ఉన్నాయి.

అఖిల భారత రక్షణశాఖ ఉద్యోగుల ఫెడరేషన్ కూడా ఈ సమావేశంలో పాల్గొని ఈ నిర్ణయానికి అంగీకరించింది.

అఖిల భారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ ఇదేవిధమైన నిర్ణయం తీసుకుంది.

అధిక ధరల ఎలవెన్సు లెక్కగట్టటంలో అతి ప్రధానమైన సూత్రాన్ని ఈ కమిషన్ పరిగణనలోకి తీసుకోనందుకు నిరసనగాను, ధరలు విపరీతంగా పెరిగిపోయిన ప్రస్తుత స్థితిలో కనీసం రు 10/- తాత్కాలిక ఎలవెన్సు ఇవ్వనందుకు అసమ్మతిగాను ఈ నిర్ణయం చేశారు.

సెప్టెంబర్ 21 వ తేదీన కేంద్ర ప్రభుత్వోద్యోగులందరు దేశ వ్యాపిత నిరసన దినం జరపడానికి నిర్ణయించారు

### రైల్వేపనివారల నిర్ణయం

ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ కార్యవర్గం నేడిక్కడ సమావేశమై ఏకవ్యక్తి కమిషన్‌ను బహిష్కరించడానికి నిర్ణయించింది.

ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్ పత్రికాగోష్ఠిలో ఈ నిర్ణయాన్ని తెలియచేస్తూ రైల్వే కార్మికులకు ప్రత్యేక వేతనాలబోర్డునియమించాలన్న కోర్కెదృష్ట్యా చౌకగా ఆహార ధాన్యాలను సరఫరాచేయాలన్నకోర్కె దృష్ట్యాను ఈ నిర్ణయం చేయవలసివచ్చినదని అన్నారు. ఈ ఏక వ్యక్తి కమిషన్ పరిశీలనాంశాలలో విస్తృతప్రాతంగా అధిక ధరల ఎలవెన్సు పెంపుదలకు సూత్రానికి అవకాశంలేదని శ్రీ ఆల్వారిస్ తెలియజేశారు.

## సింహళంలో స్వరణ్‌సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, కామన్వెల్తు కార్యదర్శి శ్రీ సి ఎస్ ఝూ తో కలిసి నేడుదయం విమానంలో కొలంబో చేరారు.

వీరు మూడురోజులు సింహళంలో పర్యటిస్తారు.

* * *

విజయవాడ, సెప్టెంబరు 11

కృష్ణ, గుంటూరు నెల్లూరుజిల్లాలోను, కొన్ని చోట్ల తెలంగాణా, రాయలసీమ జిల్లాలలోను వచ్చే 88 గంటలలో భారీవర్షాలు పడవచ్చు.

## కేరళలో రాష్ట్రపతి పాలన ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

కేరళ శాసన సభను రద్దుచేసి, అక్కడి పరిపాలనా బాధ్యతను స్వీకరిస్తూ రాష్ట్రపతి నేడు ఒక ప్రకటన చేశారు.

'రాజ్యాంగంలో పొందుపరచిన నిబంధనల మేరకు ఆ రాష్ట్ర పరిపాలన సాగడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది" అని ఆ ప్రకటనలో వుంది.

కేరళ గవర్నర్ నుండి కేంద్రప్రభుత్వానికి రాష్ట్రంలోని పరిస్థితి గురించిన ఒక వివరమైన నివేదిక చేరింది. కేంద్ర మంత్రివర్గం యీరోజు మధ్యాహ్నం ఆ నివేదికను చర్చించింది. ఆ తరువాతే రాష్ట్రపతి యీ ప్రకటన చేశారు.

కొత్త శాసనసభ ఏర్పాటయ్యే లోగా రాష్ట్రగవర్నరుకు పరిపాలనాబాధ్యత అప్పగింత జరుగుతుంది. ఆయనకు ఒక సలహాదారు నియామకం జరుగుతుందని అనుకుంటున్నారు.

ఇంతకుముందు నిర్ణయమైన కార్యక్రమం మేరకు ఫిబ్రవరి నెలలో శాసనసభకు ఎన్నికలు జరగవలసి వుంది.

### లోక్‌సభకు నివేదన

కేంద్ర హోం మంత్రి శ్రీ నందా రాష్ట్రపతి ప్రకటనను నేడు లోక్‌సభకు నివేదించారు.

ముందు నిర్ణయమైన మేరకు ఫిబ్రవరిలోనే శాసనసభ ఎన్నికలు జరగడం ఖాయమేనా అని శ్రీ హెచ్. వి. కామత్ (యస్. యస్. పి.) ప్రశ్నించారు.

ఆ విషయం నిర్ణయం చేయవలసింది ఎన్నికల కమిషన్ అని హోం మంత్రి జవాబు ఇచ్చారు.

1956 లో కేరళ రాష్ట్రం ఆవిర్భవించిన నాటినుండి అధ్యక్ష పరిపాలన సాగటం ఇది మూడవసారి నేడు అధ్యక్షపరిపాలన విధిస్తూ చేసిన ప్రకటన అంతగా ఎవరినీ ఆశ్చర్యపరచలేదు.

శంకర్ మంత్రివర్గ రాజీనామాను కేరళ గవర్నరు శ్రీ గిరి ఆమోదించారు. సెప్టెంబరు 10వ తేదీ సాయంకాలం నుండి ఇది అమలు

(మిగతా 2 వ పేజీలో)

## 'ఒరిస్సా శాసనసభను రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరపాలి'

### రాష్ట్ర సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షుని ప్రకటన

భువనేశ్వర్, సెప్టెంబర్ 11

ఒరిస్సా శాసనసభను వెంటనే రద్దుచేసి తిరిగి కొత్త ఎన్నికలు జరపాలని రాష్ట్ర సంయుక్త సోషలిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ రవీంద్ర మోహన్‌దాస్ నేడు ఒక ప్రకటనచేశారు.

ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్ర రాజీనామా యిచ్చినట్లు వెలువడిన వార్తపై వ్యాఖ్యానించుతూ రాష్ట్ర రాజకీయ రంగాన్ని పూర్తిగా సంస్కరించవలసి ఉందనీ, అందుకు ఎన్నికలు కొత్తగా జరపడమే మార్గమనీ ఆయనఅన్నారు.

"శ్రీ బిరేన్‌మిత్ర రాజీనామా ఒక రాజకీయ కపటనాటకం' అని శాసనసభా కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ గంగాధర పాయక్ రే వ్యాఖ్యానించారు. కాంగ్రెసులోని గ్రూపు తగవులే ఈ రాజీనామాకు అసలు కారణమని అన్నారు.

### కొత్త నాయకుని ఎన్నికపై కుమ్ములాట

కొత్త నాయకుని ఎన్నిక సమష్టి అంగీకారంపై జరగాలని, లేనిచో ఇందుకు పోటీ జరుగుతుందని ఒరిస్సా మాజీమంత్రి, ఒరిస్సా శాసనసభ తిరుగుబాటు కాంగ్రెస్ గ్రూపు నాయకుడు అయిన శ్రీ పవిత్రమోహన్‌ప్రధన్ నేడిక్కడ అన్నారు.

కాంగ్రెసు శాసనసభా పక్షానికి తిరిగి బిజూ పట్నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక కావచ్చునని కొన్ని పత్రికలలో పడినవార్తలపై శ్రీ ప్రధన్ వ్యాఖ్యానించుచూ పై విధంగా అన్నారు.

నా అనుచరుల కోరికపై అవసరమైతే నేను పోటీ చేయడానికి వెనుదీయను" నేను నా స్నేహితులు ఐక్యతకు సంసిద్ధమే ఇందుకు అందరికి అంగీకారమైన నాయకుని ఎన్నుకోవాలి. ఆ విధంగా సమష్టిగా నిర్ణయం జరగకపోతే పోటీఉండితీరుతుంది పంజాబ్‌లో వలెనే ఒరిస్సాలో కూడా అందరికి యిష్టమైన నాయకుని ఎన్నుకొనేటట్లు కేంద్ర కాంగ్రెస్ నాయకులు జాగ్రత్త తీసుకోవాలి" అన్నారు.

శాసనసభా నాయకత్వానికి శ్రీ ప్రధన్ శ్రీ బిరేన్ మిత్రాపై పోటీచేసి లోగడ ఓడిపోయాడు

## విజయవాడలో పోలీసులచే కరెన్సీ నోట్ల స్వాధీనం

విజయవాడ, సెప్టెంబరు 11

విజయవాడ పట్టణంలోని నాల్గవ నెంబరు పోలీసుస్టేషను దగ్గరలో కాపురముంటున్న ఒకరి ఇంట్లో కొన్నివేల రూపాయల దొంగ కరెన్సీ నోట్లను పోలీసులు స్వాధీన పరచుకున్నట్లు తెలుస్తూంది. ఇంకా వారి యింట్లోనే వున్న సన్‌లైట్ సబ్బులను, గ్రౌండీ సీసాలనుకూడా పోలీసులు వశపరచుకున్నట్లు తెలుస్తోంది దీనిపై ఇంకా దర్యాప్తు జరుగుతోంది

విశాలాంధ్ర

# సోవియట్ స్నేహ హస్తం

అవసరంలో ఆదుకొన్న వాడే అసలైన మిత్రుడని ఆంగ్లంలో సామెత. భారత దేశం స్వాతంత్ర్యం పొందిన నాటినుండి నేటివరకు ప్రతి క్లిష్ట సమయంలోనూ, మనకు సహాయ సహకారాలందజేసిన స్నేహహస్తం ఎవరిదంటే సోవియట్ యూనియన్‌ది అని మన అనుభవం నిరూపిస్తున్నది.

భారత దేశం స్వతంత్ర దేశంగా అవతరిస్తున్న తరుణంలోనే మన దేశంలో భాగమయిన కాశ్మీర్‌ను కబళించటానికి పాకిస్తాన్ దాడి చేసింది. అందుకు సామ్రాజ్యవాదుల ప్రోత్సాహ మున్నదనే విషయం స్పష్టమవుతున్నప్పటికీ అనాడు పూర్తిగా వారి ఆధిపత్యంలోనే వున్న ఐక్యరాజ్యసమితికి భారత దేశం కాశ్మీర్ సమస్యపై ఫిర్యాదు చేసింది. కాని అక్కడ మనం నేర్చుకున్న గుణపాఠమేమిటి? సోవియట్ యూనియన్ తన వీటో ప్రయోగించకుంటే, అమెరికా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ప్రోద్బలంతో ఐరాస మనమే దోషులని తీర్పు చెప్పి వుండేది. ఐరాస లోనూ, బయటా కాశ్మీర్ సమస్యపై మనల్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్న అగ్రరాజ్యం సోవియట్ యూనియన్ ఒక్కటే.

స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణంద్వారా రాజకీయ స్వాతంత్ర్యాన్ని పదిల పరుచుకొనే క్లిష్ట సమస్య ఆ పిమ్మట మన కెదురైంది. అప్పుడు కూడా మనకు భారీ పరిశ్రమల స్థాపనకు అవసరమయిన సహాయం అందజేయడానికిముందుకు వచ్చిన దేశం సోవియట్ యూనియనే. భిలాయ్ ఏర్పడిన మీదటనే సామ్రాజ్యవాద దేశాలు రూర్కెలా, దుర్గాపూర్‌ల నిర్మాణానికి పూనుకొన్న విషయం ఎవరూ కాదనలేరు.

ఆర్థిక రంగంలో భిలాయ్‌తో ప్రారంభమయిన సోవియట్ భారత సహకారం, నూనె, రసాయనికాది భారీ పరిశ్రమలకు, వాణిజ్య సాంకేతిక, వైజ్ఞానిక రంగాలకు విస్తరించి స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో ప్రముఖపాత్ర వహిస్తున్నది.

నేడు పాకిస్తాన్ కవ్వింపు చర్యల వల్లనేమి, మన సరిహద్దులపై చైనా దాడి జరిపినందువల్లనేమి మన రక్షణ బలాల పాటవాన్ని పెంపొందించుకోవటం, అందుకు మూలాధారమైన రక్షణ పరిశ్రమలను స్థాపించుకోవడం ఒక ప్రధాన సమస్యగా మన ముందున్నది.

ఈ విషయంలో కూడా భారత ప్రభుత్వం మొదట అమెరికా సాయానికే ఎదురుచూచింది.

రక్షణ మంత్రి శ్రీ చావన్ అమెరికా వెళ్ళారు. వెళ్ళిన మనిషి వెళ్ళినట్లే తిరిగి వచ్చేశారు. మనకు అత్యవసరమయిన సూపర్ సానిక్ విమానాలు సరఫరా చేయడానికి వీలులేదని అమెరికా నిర్మొహమాటంగా చెప్పివేసింది. తమ "గొడుగు"క్రింద "సురక్షితంగా" వుండడానికి అంగీకరించకుండా సొంత ఆయుధాలు ఎందుకని అమెరికా భావం.

అయితే అదృష్టవశాత్తు అమెరికా ముఖంపైననే పొద్దుపొడిచే రోజులు గతించాయి. నూతన స్వతంత్ర దేశాలకు సోషలిస్టు శిబిరంఅండ వున్న రోజులివి.

మిగ్ విమాన ఫ్యాక్టరీ నిర్మాణానికి తోడ్పడగలనని సోవియట్ యూనియన్ ఇదివరకే వాగ్దానం చేసివుంది.

మరి కొన్ని మిగ్ 21 రకం యుద్ధ విమానాలను, సబ్‌మెరీన్లను సైన్యానికి అవసరమయిన ఇతర ఆయుధాలను సేకరించడానికి, మిగ్ విమాన ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన సంప్రతింపులు సాగించడానికి, శ్రీ చావన్ సోవియట్ యూనియన్ వెళ్ళి జయప్రదంగా సంప్రతింపులు పూర్తిచేసుకున్నారు.

ఇంతవరకు ఆర్థిక, వాణిజ్య వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలకే పరిమితమైఉన్న సోవియట్ భారత సహకారం ఆయుధ సైనిక వ్యవహారాలకు విస్తరించటంలో సామ్రాజ్యవాదులకుదేశంలోనిఅభివృద్ధినిరోధకులకు గంగ వెర్రులెత్తాయి. అదిలోనే అడ్డుపుల్లలువేయటానికి ప్రయత్నాలు జరిగాయి. మిగ్ విమాన నిర్మాణ పథకాన్ని వదులుకొంటే సూపర్ సానిక్ విమానాల ఫ్యాక్టరీ నిర్మాణాన్ని గూర్చి ఆలోచిస్తామనే సూచనలు వారి నుండి వచ్చాయి.

సోవియట్ యూనియన్‌లో భారత రక్షణమంత్రి సాగిస్తున్న సంప్రతింపులను గురించి అమెరికా ప్రభుత్వం ఆందోళన చెందుతూ వుందని ఆ దేశ రాయబారి చెస్టర్ బౌల్సు మన ప్రభుత్వానికి చెప్పారట కూడ.

కాని భారత ప్రభుత్వం, బహుశా గతానుభవం మూలంగా, దృఢమైన వైఖరి అవలంబించింది.

సోవియట్‌యూనియన్‌లో చావన్ 8 రోజులపాటు పర్యటించారు. కృశ్చేవ్, మాలినోవస్కీ, మొదలగు ప్రముఖులను కలుసుకొని చర్చలు జరిపారు. సోవియట్ ప్రజలూ ప్రభుత్వమూ తమ పట్ల చూపిన ఆదరాభిమానాలకు, మనకు ఏదవసరమయితే అది అడిగినదే తడవుగా ఇవ్వటానికి సిద్ధపడిన సోవియట్ ప్రభుత్వ నిస్వార్థ సహాయానికి శ్రీ చావన్ ముగ్ధులయ్యారు.

"భారత సోవియట్ ప్రధానులు కీర్తిశేషులు శ్రీ నెహ్రూ, కృశ్చేవ్‌లు పునాదివేసి నిర్మించిన భారత సోవియట్ స్నేహం శాశ్వతమైనదీ, దృఢతరమైనదీ" అని చావన్ అన్న మాటలు మాటవరుసకన్నవి కాదనీ, అక్షరాల నిజమనీ 17 ఏళ్ళ అనుభవం చాటిచెప్పుతున్నది.

శ్రీ చావన్ సోవియట్ నాయకులతో జరిపిన సంప్రతింపులు మాలినోవస్కీ అన్నట్లు "ఉభయ దేశాల రక్షణ బలాలమధ్య స్నేహ సంబంధాల విస్తరణ"కు దారితీయటంతో భారత సోవియట్ మైత్రిలో ఒక నూతనాధ్యాయం ప్రారంభమయిందని చెప్పవచ్చు.

శ్రీ చావన్ స్వదేశానికి బయలుదేరి వచ్చేలోగానే సోవియట్ యూనియన్ చేరుకోనున్న రాష్ట్రపతి రాధాకృష్ణ ఉభయదేశాలమధ్య మైత్రికి మరింత దోహదం చేయగలరనే విషయంలో సందేహంలేదు.

ప్రతి క్లిష్ట సమయంలోనూ మనకు తోడ్పడుతున్న సోవియట్‌తో మన మైత్రీబంధాలు దిన దిన ప్రవర్ధమానమవుతూ వున్నందుకు సంతోషించని భారతీయుడు లేడు.

## ధరల పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

జూన్ నెలలో టోకు ధరల సూచి 148. ఉంటే జులై నెలలో 150.5 కు పెరిగిందని (1953=100) అధికారరీత్యా నేడు ప్రకటించారు.

## 'త్వరలో బైలాదిల్లా పథక కార్యక్రమం చురుగ్గాసాగుతుంది'

### జనరల్ మేనేజర్

### కె.సి. పథక్ పత్రికా ప్రకటన

జగ్దల్‌పూర్, సెప్టెంబరు 10

రానున్న పనుల కాలంనుండి బైలదిల్లా కాకిరాయి పథక కార్యక్రమం చురుకుగా సాగుతుందని బైలదిల్లా ప్రాజెక్టు జనరల్ మేనేజరు శ్రీ కె సి పథక్ పత్రికా విలేకరులతో నిన్న చెప్పారు.

ప్రాజెక్టు అభివృద్ధి కొంతవరకు తప్పని పరిస్థితుల్లో కుంటుపడినమాట వాస్తవమేననీ, అయితే ప్రాజెక్టు కార్యకలాపాలలో ఏమాత్రం అభ్యున్నతి సాధించబడలేదని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు వాస్తవంకాదని ఆయన అన్నారు. గనుల ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం దాదాపు పూర్తయిందని ఆయన అన్నారు సర్వే కార్యక్రమంలో 200 మందికిపైగా పనిచేస్తున్నారనీ. గనుల ప్రదేశం నుండి రవాణాకోసం పట్టాలను నిల్వచేసే స్థలానికి మైలు పొడుగున సొరంగం త్రవ్వడానికి 23¾ లక్షల రూపాయలకు కంట్రాక్టు ఇవ్వబడిందని ఆయన అన్నారు

భారతదేశంలోని ముఖ్యమైన ఇనుము గనులలో బైలాదిల్లా గని ఒకటి. ఇక్కడ త్రవ్వబడే కాకిరాయిలో అత్యధికభాగం జపానుకు ఎగుమతి చేసేందుకు ఉద్దేశించబడింది.

## నదీజలాల పంపిణీ సమస్యపై మళ్ళీ ముఖ్యమంత్రుల చర్చ

న్యూఢిల్లీ సెప్టెంబరు 10

కృష్ణా-గోదావరి జలాలపంపిణీ సమస్యపై మైసూరు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు వచ్చే జాతీయాభివృద్ధి సమావేశ సందర్భంలో మళ్ళీ చర్చలు జరుపుతారని ఇర్రిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి డా॥ కె.ఎల్. రావు నేడు లోకసభలో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు.

# మిరాజ్‌కర్ ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారాలు

## ఆరుసార్లు విదేశపర్యటనలుజరిపినవాస్తవాన్ని ఆయన మరుగు పరచడం భావ్యమా అని శ్రీ డాంగే సూటి ప్రశ్న

మహా ప్రవాహంలోపడి, మునిగి పోతున్న వ్యక్తి గడ్డిపరకనైనా పట్టుకొని, గట్టెక్కాలని తాపత్రయ పడిన చందంగాచీలికవాద ముఠా వారు శ్రీ ఎస్ ఎస్. మిరాజకర్ ప్రకటనను ప్రచారం చేసుకొని, ఏదో లాభం పొందామని ఆశపడడంలో ఆశ్చర్యంలేదు. శ్రీ మిరాజకర్ ప్రకటనలోని కొన్ని అంశాలకు సమాధానమిస్తూ అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీఎస్ ఏ. డాంగే జారీచేసిన ప్రకటనను ఇక్కడ ప్రచురిస్తున్నాం. [సం]

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎస్ మిరాజ్‌కర్ కేరళ పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూపై అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఏ. డాంగే జారీచేసిన పత్రికా ప్రకటన పూర్తి పాఠం యిది:

'ఎ. ఐ. టి. యు. సి. అధ్యక్షుడు కామ్రేడ్ మిరాజకర్ శ్రీ ఇ.ఎమ్.ఎస్. నంబూద్రిపాద్ చే నడుపబడుతున్న మలయాళ దినపత్రిక 'దేశాభిమాని'కి ఒక ఇంటర్వ్యూ యిచ్చినట్లు ప్రకటించబడింది. ఆ ఇంటర్వ్యూలోని కొన్ని భాగాలు ఇంగ్లీషు పత్రికలలో కూడా ప్రచురితమైనాయి ఎ. ఐ. టి. యు. సి కేంద్రంపైన, ముఖ్యంగా నాపైన, ఆ యింటర్వ్యూలో కొన్ని ఫిర్యాదులు చేయబడినవి.

### అతిముఖ్యమైన ఫిర్యాదు

కామ్రేడ్ మిరాజకర్ చేసిన అతి ముఖ్యమైన ఫిర్యాదు ఇది: ఎ. ఐ. టి. యు. సి గుమస్తాకు రు 200/- జీతంయిస్తూ, తనకు రు 100 మాత్రమే యిస్తున్నారని, (కొన్ని పత్రికలలో ప్రకటించినట్లు రు 1000/-కాదు) దీనికి సంబంధించిన వాస్తవ విషయా లివి:

'ఎ. ఐ. టి. యు సి కేంద్రంలో మొత్తం ఏడుగురు (నన్ను మినహాయించి) పనిచేస్తున్నారు, వారిలో ఇద్దరు ఎన్నుకోబడిన కార్యదర్శులు. ఏ.ఐ.టి.యు.సి కేంద్రంలో రెండు జీతాల స్కేళ్ళు అమలులో వున్నాయి రు 300, 250.

"దీనితోపాటు, దేశంలోని వివిధ కేంద్రాలలో పనిచేస్తున్న పదిమంది ఆర్గనైజర్ల ఖర్చులలో కొంతభాగాన్నికూడా మేమే భరిస్తున్నాము. వారంతా ట్రేడ్ యూనియన్ పనికి తమ పూర్తికాలాన్ని వినియోగిస్తున్నవారే.

'అధ్యక్షుని పదవి జీతమిచ్చే పదవి కాదు, అయితే, అధ్యక్షుని స్థానిక రాకపోకల ఖర్చుల నిమిత్తం నెలకు రు 100 లు లేక రు 150 లు యిచ్చే సంప్రదాయాన్ని ఏ.ఐ.టి.యు సి. పాటిస్తున్నది. కీర్తిశేషులు శ్రీ ఎస్.ఎమ్. జోషీ హయాంలో ఈ సంప్రదాయం ప్రవేశపెట్టబడింది. అటు తరువాత ఆ పదవిలోకి శ్రీ మిరాజ్‌కర్ వచ్చిన పిదపకూడా అదే విధంగా, డబ్బు చెల్లించబడుతున్నది.

### మిరాజ్‌కర్ రాకపోకల ఖర్చులు

"తనకు రాకపోకల ఖర్చులు కూడా యివ్వడంలేదని కామ్రేడ్ మిరాజ్‌కర్ చేసిన ఫిర్యాదులో నిజం లేదు. ఆయనకు ఎప్పుడూ విమానం టిక్కెట్లు, లేక ఫస్టుక్లాస్ టిక్కెట్లు కొనబడుతున్నవి. ఆయన ఏ.ఐ.టి.యు.సి సమావేశాలకు ఎప్పుడువచ్చినా, హోటల్ ఖర్చులతో సహా సకల ఖర్చులను ఏ. ఐ. టి. యు. సి. యే భరిస్తున్నది

### మిరాజకర్ ఇంటి పరిస్థితు లెలాంటివి?

"పైగా, కామ్రేడ్ మిరాజకర్ యింట్లో పరిస్థితులు అంత విషమమైన వేమీకాదు. ఏ. ఐ. టి. యు. సి. యిచ్చే అలవెన్సుపై ఆధారపడి జీవించవలసిన అగత్యం ఆయనకు లేదు ఆయన భార్య బొంబాయి కార్పొరేషన్ స్కూల్సులో సీనియర్‌గ్రేడ్ టీచరుగా నెలకు రు. 350/- సంపాదిస్తున్నది ఆయన తన యింటర్వ్యూలో ప్రస్తావించిన తన కుమారుడు నెలకు యిప్పుడు 300/- సంపాదిస్తున్నాడు. ఆయన కొడుకు 'పరోకరు పార్టీ' ప్రెస్‌లో శిక్షణపొంది, ప్రస్తుతం లినో ఆపరేటర్‌గా రు 500/- లు లేక అంతకుపైగా సంపాదిస్తున్నారు. అందుచేత ఏ. ఐ. టి. యు సి. గాని, పార్టీ గాని ఆయన నేడు 'పనికిరాకుండా' చేయడానికి కుట్రపన్నడమనే సమస్యలేదు.

"అయినా, ఆయనతనకు మరికొంత మొత్తం డబ్బుకావాలని అడగవచ్చు. ఆయన ఈ ఇంటర్వ్యూ యివ్వడానికి ముందు ఎన్నడూ తనకు మరికొంత మొత్తం అవసరమని అడగనేలేదు.

### ఆరుసార్లు విదేశాలను సందర్శించిన మిరాజ్‌కర్

"విదేశాలకు ప్రతినిధివర్గాలను పంపే విషయంలో ఏ. ఐ. టి. యు. సి. తన కేదో అన్యాయంచేసినట్లు, అధ్యక్షుణ్ణి కాదని నేనేదో 'నా డ్రైవరుని' అంటే ఎ ఐ టి. యు. సి. డ్రైవరుని విదేశాలకు వెళ్ళే ప్రతినిధివర్గంలో చేర్చినట్లు కామ్రేడ్ మిరాజ్‌కర్ ఫిర్యాదు చేస్తున్నారు. దీనికి సంబంధించిన వాస్తవాలు ఏమిటి?

"కామ్రేడ్ మిరాజ్‌కర్ ఇంతవరకు ఆరుసార్లు విదేశాలకు వెళ్లారు. కామ్రేడ్ కె టి సూలేతోపాటు ఇంతవరకు అమెరికాను సందర్శించిన కమ్యూనిస్టు ఆయన ఒక్కరే. ఆయన విదేశ పర్యటనలకు సంబంధించిన వివరాలివి:

1. 1945 అక్టోబరు - నవంబరు నెలల్లో పారిస్‌లో జరిగిన 27 ఏ ఐ. ఎల్. ఓ మహాసభకు ఆయన హాజరయ్యారు.
2. 1948 సెప్టెంబరు-అక్టోబరు నెలల్లో కెనడాలోని మాంట్రియల్‌లో జరిగిన ఐ. ఎల్. ఓ సమావేశానికి ఆయన హాజరై, అక్కడనుంచి న్యూయార్క్ తదితర ప్రాంతాలకు వెళ్ళారు.
3. 1955 ఏప్రిల్ మే నెలల్లో మే దినోత్సవ ప్రతినిధివర్గంలో సభ్యుడుగా ఆయన రుమేనియా వెళ్ళారు.
4. హెల్సింకీలో జరిగిన శాంతిమహాసభలో ఆయన పాల్గొన్నారు.
5. మాస్కోలో జరిగిన ప్రపంచ నిరాయుధీకరణ మహాసభకు ఆయన హాజరయ్యారు.
6. 1961 ఆగస్టు, సెప్టెంబరునెలల్లో చికిత్స కోసం, విశ్రాంతికోసం ఆయన మాస్కో వెళ్ళారు.

ఈ పర్యటన సందర్భంలోనే ఆయన యుగోస్లావియా, జెకొస్లొవాకియా తదితర తూర్పు యూరోపియన్ దేశాలను కూడా సందర్శించి వచ్చారు.

### మిరాజ్‌కర్ అసూయ వెలిబుచ్చిన డ్రైవర్ ఎవరు?

ఆయన ఆక్షేపణ తెలిపిన డ్రైవరు ఎవరో కాదు ఒక సమ్మె సందర్భంలో ఉద్యోగం కోల్పోయిన ట్రేడ్ యూనియన్ నాయకుడు ఆయన. ఆ డ్రైవరు యు. పి. రోడ్డు ట్రాన్స్‌పోర్టు యూనియన్ ఆర్గనైజర్, కార్యదర్శి ఒక సమ్మె సందర్భంలో అతడు తన ఉద్యోగాన్నికోల్పోయాడు.ఎ.ఐ టి.యు సి కి డ్రైవర్ అవసరం కాగా ఆయనను అందుకు నియమించాము రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ ప్రతినిధివర్గంలో సభ్యుడుగా ఆయనను మాస్కో పంపించాము. అక్కడనుంచి ఆయన ప్రపంచ కార్మిక సమాఖ్య మహాసభకు వెళ్లారు.

ఎ. ఐ. టి యు. సి. కార్యకలాపాలపట్ల కామ్రేడ్ మిరాజకర్ ఏమంత ఆసక్తిని ప్రదర్శించక పోవడం ప్రపంచ కార్మిక సమాఖ్య మహాసభకు వెళ్లడానికి ఆయన అభిలాషను వ్యక్తం చేయక పోవటం వల్ల ఆయనను ప్రతినిధివర్గంలో చేర్చలేదు. దేశం మొత్తంమీద నుంచి 25 మంది ప్రతినిధులు. ఏడుగురు ప్రేక్షకులు ఆ కార్మిక మహాసభకు వెళ్లారు.

'నిజానికి, ఎ.ఐ టి.యు సి. తన డ్రైవరును, ఒక కార్మికుని ప్రపంచ మహాసభకు పంపినందుకు అధ్యక్షుడు గర్వపడాలి. అందుకు మారుగా ఆయన ఆక్షేపణ తెలుపుతున్నారు ఏ.ఐ టి.యు.సి. కేంద్రంలో పనిచేసేవారందరిని (ఎన్నికైనవారు కాక) కనీసం ఒకసారైనా విదేశాలకు వెళ్ళేప్రతినిధివర్గంలో పంపే ఒక సంప్రదాయాన్ని ఏ.ఐ టి.యు.సి.పాటిస్తూ వస్తున్నది ఈ విధంగా ఇంతవరకు అయిదుగురు సభ్యులను పంపాము. వారిలో ఎవరూ ఏ ట్రేడ్ యూనియన్‌లోను పని చేసేవారు కాకపోవడంవల్ల, విదేశాలకు వెళ్ళే అవకాశం వారికి లేకుండా పోతున్నది. అందుచేతనే వారి విషయంలో ఈ సంప్రదాయాన్ని ఏ. ఐ. టి యు. సి పాటిస్తున్నది. వారు విదేశాలకు వెళ్లి అనుభవం గడించడం వల్ల ఏ. ఐ టి. యు సి. కృషికి ఎంతగానో తోడ్పడగలరు, అది కాక, ఎప్పుడు విదేశాలకు ప్రతినిధి వర్గాలను పంపించవలసి వచ్చినా, ఆ విషయంలో రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ శాఖలు లేక వాటి కార్యవర్గాలతోను, లేక వాటి కార్యదర్శి వర్గాలతోను సాధారణంగా సంప్రతించిన మీదటనే ప్రతినిధివర్గాలను నిర్ణయిస్తాము.

"మిరాజ్‌కర్ విషయంలో ఎ. ఐ. టి. యు సి. కేంద్రం ఏవిధమైన అలక్ష్యభావం చూపలేదనడానికి పైనపేర్కొన్న వాస్తవ విషయాలు సరిపోతాయి.

"పోతే ఏ. ఐ. టి యు సి. కి ప్రపంచ కార్మికసమాఖ్య అందజేసిన సహాయనిధికి సంబంధించి ఆయన అల్లినకథ అమూలాగ్ర కల్పితం ఆ సహాయనిధి ఏ. ఐ. టి యు. సి. ద్వారా ఖర్చుచేయబడుతున్నది. ఆఫీసులో అందుకు సంబంధించిన వ్యక్తులు దానికి సంబంధించిన లెక్కా-డొక్కా రాస్తున్నారు. ఎ.ఐ.టి. యు సి. ప్రధాన కార్యదర్శిగా, ప్రపంచ కార్మిక సమాఖ్య ఉపాధ్యక్షుడుగా నేను ఆనిధి సంగతి, పద్దులను చూస్తున్నాను. ఏ. ఐ. టి. యు సి. అధ్యక్షుడుగా ఆయన ఎప్పుడైనా నన్ను ఆ నిధిని గురించి అడగవచ్చు. నేను ఆఫీసులో లేని సమయంలోకూడా ఆయన స్వయంగా ఆ ఖాతా పుస్తకాలను తిరగవేయవచ్చు. ఈ విషయం గురించి ఉత్తరోత్తరా నేను మరికొంత చెప్పవలసి రావచ్చు.

"కామ్రేడ్ మిరాజ్‌కర్ సుదీర్ఘమైన తన ఇంటర్వ్యూలో అన్య విషయాలు అనేకం తడిమారు వాటికి సమాధానం చెప్పవలసిన అగత్యం వుందని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే అవన్నీ ఆయన సొంత ఊహాజనితాలు. అదీకాక, కొంతకాలంగా నా మీద పనిగట్టుకొని దుష్ప్రచారం సాగిస్తున్నట్టి వారు ప్రోగుచేసిన "అబద్ధాల అంబులపొది" లోని అంబులనే తీసుకొని, వేళకానివేళ బయలుదేరి, ఆయన నాపై సంధించారు. ఈ దుష్ప్రచారాన్ని దాని కర్మకు దానిని వదిలిపెట్టడమే ఉచితమవుతుంది ఇంతకీ అసలు కథ వంద రూకలసమస్య చుట్టూ తిరిగిందని వేరే చెప్పాలా?'

# ఒరిస్సా మంత్రులపై ఆరోపణలు

## కేంద్ర పరిశోధక శాఖ ప్రాథమిక విచారణ సాగిస్తున్నదని రాజ్యసభలో శ్రీ నందా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

కొంతమంది ఒరిస్సా మంత్రులపై వచ్చిన ఆరోపణలను కేంద్ర పరిశోధక సంస్థ ప్రాథమిక విచారణ జరుపుతూ వున్నదని హోం మంత్రి శ్రీనందా నేడు రాజ్యసభలో చెప్పారు.

తరువాత ఏమి చర్యలు ఏదశలో తీసుకోవాలనే విషయం ఈ విచారణ ఫలితాలపై ఆధారపడి వుందని అన్నారు.

ఒరిస్సామంత్రులపైకొన్ని ఆరోపణలుచేస్తూ ఒరిస్సా శాసనసభ్యులు కొంతమంది మెమోరాండం ఇచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఆరోపణలనుగూర్చి విచారణ చేయడానికి ప్రభుత్వంతక్షణమే ఒక కమిషను నియమించాలని రాజ్యసభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు నేడు కోరారు.

ఒరిస్సాలో మంత్రివర్గాన్ని పునర్నిర్మించేటప్పుడు ఎవరిపై ఆరోపణలు చేయబడ్డాయో వారిలో ఎవ్వరూ ముఖ్యమంత్రిగా నియమించబడబోరని ప్రభుత్వం హామీ ఇవ్వాలని పలువురు సభ్యులు డిమాండు చేశారు

అటువంటి హామీ ఇచ్చే స్థితిలో లేనని శ్రీ నందా సమాధాన మిచ్చారు.

ఒరిస్సా మంత్రులపైన మాజీమంత్రులపైన వచ్చిన ఆరోపణలను తెలియజేయవలసిందిగా ప్రతిపక్ష సభ్యులు కోరారు

ప్రజాక్షేమం దృష్ట్యా వీటిని వెల్లడించటానికి వీలులేదని, అంతకుముందు ఉపమంత్రి శ్రీ యల్ యన్ మిశ్రా చెప్పారు.

"ఆరోపణలను గురించి ప్రకటించడానికి దాటటం న్యాయం కాదు. రాజకీయ జీవిత ప్రమాణాలను మనం పాటించడం అవసరం. పైగా ఈ ఆరోపణల వ్యవహారమేమిటో పత్రికల్లో వెల్లడి అయింది" అని శ్రీనందా అన్నారు.

శ్రీ మణి: కొంతకాలంలోనే తను పదికోట్ల రూపాయల ఆస్తి సంపాదించానని శ్రీ బిజూ పట్నాయక్ కొన్ని రోజుల క్రితం చేసిన ప్రకటనను ప్రభుత్వం గమనించిందా? అంత ఆస్తి న్యాయమైన మార్గంద్వారా ఆర్జించడంసాధ్యమని ప్రభుత్వం భావిస్తున్నదా?

శ్రీ నందా: రాష్ట్రపతికి పంపిన విజ్ఞాపనలోని ఆరోపణల్లో ఇదీ ఒకటి.

రాజ్‌పాల్: ఉన్నత పదవుల్లోవున్న వారిపై వచ్చిన ఆరోపణలను విచారించే విషయమై సంతానం కమిటీ చేసిన సూచనలపై కేంద్ర మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు వున్నందువల్లనే కమిషన్ నియామకంలో ఆలస్యం జరుగుతున్నదా?

శ్రీ నందా: సంతానం కమిటీ సిఫార్సులు పరిశీలనలో వున్నాయి

దానిపై ఏమి నిర్ణయించినా, రాష్ట్రపతికి పంపిన విజ్ఞాపనపై చర్యలు తీసుకొనే విషయంలో ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకోదు.

శ్రీనిరేన్ ఘోష్: మంత్రులకుసంబంధించిన ఈ వ్యవహారాల పరిశీలనకు కేంద్ర పరిశోధక శాఖ అధికారిని పంపినందుకు ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్‌మిత్రా నిరసన తెలియజేశారా?

శ్రీ నందా: ప్రాథమిక విచారణ సాగుతూ వుంది. దానికెట్టి అవరోధమూ వుండదు.

శ్రీ లోకనాథ్‌మిశ్రా:- కొన్ని పత్రికలపై శ్రీ బిజూ పట్నాయక్ వేసిన పరువు నష్టం దావా అతనిపై వచ్చిన ఆరోపణల విచారణకు కమిషన్ నియమించేందుకు ఆటంకం కాదని న్యాయమంత్రి సలహా ఇచ్చారా?

శ్రీ నందా: మంత్రిత్వశాఖలో ఏమి జరుగుతున్నదో తెలుసుకొనేందుకు సభ్యునికి ప్రత్యేకావకాశం వున్నదేమో నాకు తెలియదు. దీనిపై చర్యలు తీసుకోవడానికి ప్రత్యేక సంస్థను నియమించే దశ ఇంకా రాలేదు.

శ్రీ ముల్కా గోవిందరెడ్డి: కళింగ పరిశ్రమల కంపెనీ, "ఒరిస్సా ఏజెంట్లు" మొదలగు సంస్థల వ్యవహారాలను పరిశీలించడానికి ఆడిటరు జనరల్ నియమించిన అధికార బృందం, "ఒరిస్సా ఏజెంట్లు" అనే సంస్థ తమ అధికారాన్ని దుర్వినియోగంచేసి 57 లక్షల లాభం ఆర్జించినదనే నిర్ణయానికి వచ్చిందా?

శ్రీ నందా: అది విచారణలో తేలుతుంది,

మంత్రులపై వచ్చిన ఆరోపణలను తెలుసుకొనేహక్కు పార్లమెంటు సభ్యులకు కలదని, బ్రిటిష్ మంత్రుల్లో కొంతమందిపై ఇటువంటి ఆరోపణలు వచ్చినప్పుడు ప్రభుత్వం వాటిని గురించి శ్వేతపత్రం ప్రకటించినదని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు.

సభాధ్యక్షుడు: అసలు విషయం అదికాదు. ఇదివరకే పత్రికల్లోవచ్చిన విషయాలను ప్రభుత్వం పునశ్చరణ చేయదలచుకోలేదు. ప్రభుత్వం విచారణ జరుపుతానని ఒక దశలో సమాచారం అందిస్తానని అంటున్నది.

ఏ దశలో వెల్లడి చేయాలో నిర్ణయించవలసింది ప్రభుత్వం కాదని ప్రజాక్షేమం దృష్ట్యానే ఈ నిర్ణయం జరగాలని శ్రీ భూపేష్ వాదించారు అవసరమయితే గతంలో ఉదాహరణలను వివరించి నా వాదనను నిరూపించుకోగలనన్నారు.

## కేరళ

(1 వ పేజీ తరువాయి)

లోకి వస్తుందని ప్రభుత్వ ప్రకటనలో ఉంది.

అధ్యక్ష ప్రకటన వెలువడిన వెంటనే రాష్ట్ర పరిపాలనా బాధ్యతలను గవర్నరు శ్రీ గిరి స్వీకరించారు.

పరిపాలన సమర్థవంతంగాను, సక్రమంగాను సాగేందుకు సహకారం, మద్దతు ఇవ్వవలసిందిగా ప్రజలకు శ్రీ గిరి విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ, పారిశ్రామిక పరిపాలనా రంగాలలో అనేక చిక్కు సమస్యలను రాష్ట్రం ఎదుర్కొనవలసి ఉన్నప్పటికీ, ప్రజల సహాయ, సహకారాలతో వీటిని అధిగమించగలమనే ఆశాభావాన్ని గవర్నరు వ్యక్తం చేశారు.

"ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానం క్రింద వ్యవసాయ, పారిశ్రామిక రంగాల పురోగమనానికి తగినంత శ్రద్ధచూపుతామని హామీ ఇస్తున్నాము.

"ఏ సమస్యపైనా న్యాయబద్ధంగా పరిష్కరించటానికి ప్రయత్నించగలమని అధ్యక్షుని తరపున మీకు నేను హామీ ఇస్తున్నాను. యావత్ ప్రజానీకం యొక్క సహాయాన్ని, సహనాన్ని నేను అర్థిస్తున్నాను" అని శ్రీ గిరి అన్నారు.

## ఎస్.ఎస్.పి నాయకుని ప్రకటన

శంకర్ మంత్రివర్గ పాలనకంటేప్రభుత్వ పాలనైనా మెరుగనేకారణంతో అధ్యక్షుని పాలనను కేరళ ప్రజలు విచారించటంలేదని కేరళ సంయుక్త సోషలిస్టు చైర్మన్ శ్రీ కె. చంద్రశేఖరన్ అన్నారు.

ఎన్నికలు స్వేచ్ఛాయుతంగాను, న్యాయసమ్మతంగాను జరగాలని ఆయన అన్నారు.

## రిటైరయిన శ్రీ శంకర్?

తిరువనంతపురం, సెప్టెంబరు 10

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చిన కొద్ది గంటలకే శ్రీ శంకర్, పింఛనుదారులలో కలసిపోయారు.

పింఛనుదారులు ఏర్పాటు చేసిన సభలో శ్రీ శంకర్ మాట్లాడుతూ తనను కొద్దికాలం క్రిందట సమావేశానికి అధ్యక్షత వహించవలసిందిగా ఆహ్వానించినప్పుడు దానికి తగిన యోగ్యత, హోదా తనకుండా అని ఆవేదన ఉండేదని అన్నారు. ఇక ఇప్పుడు ఆ యోగ్యత లభించిందని, అందుచేత తాను ప్రసంగిస్తున్నానని శ్రీ శంకర్ అన్నారు.

'నేను నేటినుండి రిటైర్ అయిపోయి పింఛనుదారులతో కలిసి పోతున్నాను" అని ఆయన ప్రకటించారు.

కాంగ్రెస్ సంస్థ నుండి ఇటీవల బహిష్కరించబడిన 15 మంది తిరుగుబాటు కాంగ్రెస్ ఎం.ఎల్ ఏ లను సన్మానాలలో, సంస్థ నిర్వహణ కార్యకలాపాలలో పాల్గొన కూడదని నిషేధిస్తూ కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తీర్మానించింది.

ఈ సూచనను ఉల్లంఘించే కాంగ్రెస్ వాదులపై క్రమశిక్షణ చర్యలు గైకొనబడతాయని జిల్లా కమిటీలకు పంపిన సర్క్యులర్లో రాష్ట్ర కమిటీ తెలియజేసింది.

# అలీన విధానానికి పడుతూన్న తూట్లు

## సోషలిస్టుదేశాలతోవాణిజ్యంపెరగకుండా అడ్డుతగులుతున్న 'సైంధవులు'

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

తూర్పు యూరపియన్ దేశాలతో భారత దేశం లాభసాటి వ్యాపారం సాగించడానికి అనేక అవకాశాలు సమకూడినప్పటికీ, న్యూఢిల్లీ అధికారులు వాటిని వినియోగించుకో నిరాకరిస్తున్నట్లు తెలుస్తున్నది

ఇందుకు రెండు కారణాలు కానవస్తున్నాయి: ఒకటి: ఉన్నత పదవులలోని నిరంకుశాధికారులు పాశ్చాత్య దేశాలపట్ల పక్షపాత బుద్ధితో ప్రవర్తిస్తూ, తూర్పు యూరపియన్ దేశాలపట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తుండటం: రెండు, అలీన విధానంపట్ల ఢిల్లీలో విశ్వాసం నానాట సన్నగిల్లి పోతుండడం.

ఇందుకు ఉదాహరణగా తూర్పు జర్మనీ విషయమే తీసుకోవచ్చు.తూర్పుజర్మనీ వాణిజ్య ప్రతినిధివర్గం ఈ మధ్య ఢిల్లీవచ్చి చాలా రోజులపాటు రాజధానిలో గడిపింది. భారతదేశానికి తమ దేశం 300 కోట్ల రూపాయల ఋణం యివ్వగలదని ఆ ప్రతినిధివర్గం కేంద్ర ప్రభుత్వానికి తెలిపింది. అయినా ఢిల్లీ అధికారులు ఆ ప్రతిపాదనపట్ల ఏమంత ఆసక్తిని గాని, సుముఖతనుకాని ప్రదర్శించలేదు.

### బాన్ అంటే భయం

తూర్పు జర్మనీతో వాణిజ్యాన్ని పెంపొందించుకొంటే, పశ్చిమ జర్మనీకి ఎక్కడ కోపం వస్తుందో, రూర్కెలా ఉక్కు కర్మాగారం విస్తరణకు వాగ్దానం చేసిన సహాయాన్ని ఎక్కడ ఉపసంహరిస్తుందోనన్న భయంకొద్దీ కేంద్ర ప్రభుత్వం తూర్పు జర్మనీ ప్రతిపాదన పట్ల ఆసక్తిని చూపలేదనీ తెలుస్తున్నది.

భారతీయ ప్రయివేట్ పరిశ్రమదారులతో సరాసరి ఒప్పందాలు కుదుర్చుకోవలసిందని భారత ప్రభుత్వం తూర్పు జర్మనీ ప్రతినిధివర్గానికి సూచించింది.

"అలాగే కుదుర్చుకొంటాంగాని, ప్రయివేట్ పరిశ్రమదారుల తరపున మీ ప్రభుత్వం హామీగా నిలుస్తుందా?' అని ఆ ప్రతినిధివర్గం అడుగగా, ఢిల్లీ అధికారులు కిమన్నాస్తిగా వూరుకొన్నారని తెలుస్తున్నది.

శక్తివంతమైనరేడియోట్రాన్స్‌మీటర్‌ను ఇండియాకు సరఫరాచేస్తానని తూర్పుజర్మనీ చాలా కాలంక్రిందటే వాగ్దానం చేసినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నోరుమెదపకుండా వూరుకొన్నది.

న్యూఢిల్లీ కోరినవిధంగా దేశంలో ఏ పరిశ్రమనైనా యంత్ర నిర్మాణ పరిశ్రమనైనా, ఇంజనీరింగ్ పరిశ్రమనైనా స్థాపించడానికి తాము సిద్ధంగా వున్నామని, ఇందుకు విదేశీద్రవ్య మారకం ఏమాత్రం అవసరం లేదని తూర్పు జర్మనీ భారత ప్రభుత్వానికి తెలిపింది అయినా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో మౌనముద్ర వహిస్తున్నది.

ఇంతకుముందుకూడా, తూర్పు జర్మనీ భారతదేశానికి మంజూరుచేసిన అప్పులో 100 కోట్లు మురిగిపోయిన ఉదంతం ఒకటి జరిగింది.

కేంద్ర ప్రభుత్వాధికారులు ఇలాంటి అనుచిత వైఖరినే ఇతర సోషలిస్టు దేశాల విషయంలోకూడా అనుసరిస్తున్నట్టి లోగడ అనేక ఫిర్యాదులు వచ్చాయి.

## శ్రీ దినేష్‌సింగ్‌తో దక్షిణాఫ్రికా జాతీయ నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

భారతదేశంలో పర్యటిస్తున్న ఆఫ్రికా జాతీయసభ నాయకులు డా. వై. యమ్. దాదూ, జె. బి. మార్క్సులు నేడు విదేశ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్‌ను కలుసుకొని దక్షిణాఫ్రికాలోని భారతీయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

తర్వాత శ్రీ దినేష్‌సింగ్ ఆఫ్రికా జాతీయ సభ నాయకుల గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు. విందుకు పార్లమెంటు సభ్యులు, ఇంకా మరికొందరు నాయకులు హాజరైనారు.

## మాస్కోలో చావన్

(1 వ పేజీ తరువాయి)

యులమై ఉన్నాం.

ఈ స్నేహ సంబంధాల విధానం ఎంత ఫలవంతంగా ఉంటుందో నా పర్యటనే అందుకు సాక్ష్యం.

సోవియట్‌లో నేను ఏ పయొనీర్ శిబిరానికి వెళ్లినా, ఏ వ్యవసాయ క్షేత్రానికి లేక సైనిక కేంద్రానికి వెళ్ళినా నెహ్రూ అస్తమయంపట్ల మీ ప్రజల గాఢమైన సంతాపం వెలిబుచ్చుతూ నాతో మాట్లాడారు. ఎంతో సానుభూతిని వెల్లడించారు. మన ఉభయ దేశాల ప్రజలమధ్య ఉన్న వాస్తవమైన, ప్రగాఢమైన మైత్రికిది చిహ్నంగా భావిస్తున్నాను. ఈ మైత్రికి ప్రధాని కృశ్చేవ్, కీ॥ శే॥ నెహ్రూలు పునాదిరాయి వేశారు.

నేటి ఉదయం నేను ప్రధాని కృశ్చేవ్‌ను కలుసుకొనే అవకాశం కల్గింది. సోవియట్ ప్రజల సమిష్టి అభిమతానికి, అభీష్టాలకు ఆయన ప్రతిబింబంగా ఉన్నారు. శాంతి,స్నేహాలకు చిహ్నంగా ఉన్నారు. భారతదేశం,ప్రధాని కృశ్చేవ్‌ను ఎంతోవిలువైన మిత్రునిగా ఎంచుతూంది. ప్రధాని కృశ్చేవ్, కీ. శే. నెహ్రూ ఉభయులు వేసిన స్నేహబీజాలు మన ఉభయ దేశాల ప్రజల మనో క్షేత్రాలలో మొలకెత్తి వేళ్ళూని కాలం గడిచినకొద్దీ పుష్పించి ఫలభరితమవుతున్నాయి."

### మాలినోవస్కీ విందు

సోవియట్‌రక్షణశాఖమంత్రి మాలినోవస్కీ చేసిన విందుకు భారత రక్షణమంత్రి శ్రీ చావన్ హాజరయ్యారు.

నేడంతా సోవియట్ ఉన్నతోద్యోగులతో ఆయుధ సామాగ్రి కొనుగోలు గురించి సంభాషణలు జరుపుతూనే వున్నారు. నేటితో సంభాషణలు ముగుస్తాయని అనుకుంటున్నారు.

## ఇండొనీషియాపై డీన్‌రస్క్ విమర్శ

వాషింగ్టన్, సెప్టెంబరు 10

మలేషియాలో ఇండొనీషియా గాలిగుమ్మట సైనికులు దిగటం దారుణమని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ నేడన్నారు.

ఈ కార్యకలాపాలను తీవ్రంగా పరిగణించవలసి ఉంటుందని డీన్ రస్క్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విధమైన చర్యలు సాగే పక్షంలో అత్యంత ప్రమాదకర మయిన దుష్ఫలితాలు సంభవించగలవని అన్నారు.

# వరంగల్లు వైద్యకళాశాల విద్యార్థులపై దౌర్జన్యకాండ

## విద్యార్థులలోనే ఒక వర్గంవారు, మరొక వర్గంవారిపై దాడిజరిపినట్లు అధికారులకు 15 మంది విద్యార్థుల ఫిర్యాదు

వరంగల్లు, సెప్టెంబరు 11

స్థానిక కాకతీయ వైద్యకళాశాలలో రౌడీయిజం మితిమీరి ప్రశాంతంగా విద్యాభ్యాసం సాగించడానికి వీలులేకుండా పోయిందని తెలుపుతూ 150 మంది వైద్య విద్యార్థులు ముఖ్యమంత్రికీ, ప్రాంతీయ వైద్యవిద్యాసంఘం అధ్యక్షులకూ నిన్న నొక మెమోరాండం సమర్పించినట్లు తెలుస్తోంది

స్థానిక వైద్య కళాశాలకు చెందిన బయట విద్యార్థులు, హాస్టల్ విద్యార్థులు కొందరు ఒక ముఠాగా బయలుదేరి, సెప్టెంబరు 7 వ తేదీ రాత్రి వైద్య కళాశాల హాస్టలుపై దాడిచేసి హాస్టల్‌లోని విద్యార్థులపై దౌర్జన్యం జరిపిన ఉదంతాన్నివారు తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

అందులో యిలా వుంది:

ఆవేళ రాత్రి 11 గంటలవేళ ఒక పథకం ప్రకారం నలభై, యాభైమంది హాస్టల్‌పై దాడిచేశారు. వీధులలోనిదీపాలను, హాస్టల్‌లోని దీపాలను ముందుగానే ఆర్పివేశారు హాస్టల్ గదుల్లోవున్న విద్యార్థులు బయటకు రావడానికి వీలులేకుండా గది తలుపులను బయట బిగించారు. అప్పుడు వారు తాము దౌర్జన్యం జరుప దలచుకొన్న విద్యార్థుల గదులవద్దకు వెళ్ళి తలుపులు తట్టారు, ఆ గదులలోని విద్యార్థులు తలుపులు తీయగానే, వారిపైబడి, సైకిల్ చైన్లతోను, తదితర పరికరాలతోను చావచితకకొట్టి మళ్ళీ వారందరినీ గదుల్లోకి తోసి బయట గొళ్ళెం పెట్టారు. అటుతర్వాత కాలేజీ స్టాఫ్ క్వార్టర్సుకు వెళ్ళి అక్కడ నివసిస్తున్న విద్యార్థులపై కూడా దౌర్జన్యకాండ సాగించారు.

ఒక విద్యార్థి ఎలాగో తప్పించుకొని, ప్రిన్సిపాల్‌వద్దకు, వార్డెన్ వద్దకు పరుగెత్తికెళ్ళి జరిగినదంతా నివేదించాడు.

ప్రిన్సిపాల్, వార్డెన్ వెంటనేవచ్చి విచారించి, పోలీసులను రప్పించారు. తాము విద్యార్థులపై దౌర్జన్యం జరిపినమాట నిజమేనని అందులో పాల్గొన్నవారు అంగీకరించారు. దౌర్జన్యకాండకు కారకులైన వారి పేర్లను పోలీసులు రాసుకొన్నారు. కాని, వారిపై పోలీసులు ఇంతవరకు ఎలాంటి చర్యా తీసుకోలేదు.

గాయపడిన విద్యార్థులు ఆసుపత్రిలో చికిత్సకై చేరారు

వైద్యకళాశాలవంటి ఉన్నత విద్యాలయంలో ఇలాంటిచర్యలు జరగటం ఆశ్చర్యంగా ఉందనీ, అధికారులు వెంటనే జోక్యం కల్గించుకొని ఈ శోచనీయ పరిస్థితిని తొలగించాలనీ వారు కోరారు.

ఈవిద్యార్థులకురక్షణకల్పించకపోతే, విరవకంగా తాము కాలేజీనుంచి మానివేయవలసి వుంటుందని వారు మెమొరాండంలో నివేదించుకొన్నారు.

వైద్య కళాశాలలో చదువుకొంటున్న ఆడపిల్లల విషయంలో కొంతమంది అసభ్యంగా ప్రవర్తించడంతో ఈ తగవు ప్రారంభమై ప్రాంతీయ విభేదాల పేరిట విషమరూపం దరించినట్లు తెలుస్తున్నది.

## పరిశ్రమలకిచ్చే అప్పుల ఏర్పాట్లు మారినందుకు శ్రీ షా అసంతృప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

జాతీయ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషను నుండి పరిశ్రమలకు ఋణాలిచ్చే బాధ్యత "ఇండస్ట్రియల్ ఫైనాన్సు కార్పొరేషన్'కు అప్పచెప్పుతూ జరిగిన కొత్త ఏర్పాట్లు తనకు నచ్చలేదని నేడు లోకసభలో వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయి షా అన్నారు.

ఒకసభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ, ఎస్టిమేట్సు కమిటీ సలహాల మేరకు ఈ మార్పు జరిగిందని శ్రీ షా అన్నారు.

"ఈ కొత్తపద్ధతి సరిగ్గా పనిచెయ్యకపోతే, ఎస్టిమేట్సుకమిటీ ని తన పూర్వాభిప్రాయాల్ని మార్చుకొని ఆ బాధ్యతను పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషనుకే దఖలుపరచవలసిందిగా కోరవలసి వుంటుంది."

### కృష్ణలంక గృహదహనాల కేసు:

# డిఫెన్సు సాక్షుల విచారణ పూర్తి

బందరు, సెప్టెంబరు 10

కృష్ణలంక అగ్ని ప్రమాదాల కేసులో నేడు డిఫెన్సు సాక్షులను విచారించారు. నేటితో ముద్దాయిల తరఫున సాక్షుల విచారణ సమాప్తమయింది.

ముద్దాయిల తరఫున సాక్షిని పబ్లిక్ ప్రాసిక్యూటర్ క్రాస్ పరీక్ష చేశారు.

మహమ్మద్ గౌస్ యిలా అన్నారు:

"నా ఇల్లు నేను కట్టుకున్నదే. అమీనాబీ ఇంటినుండి కట్టకు ఈ ఇల్లు 80 గజాల దూరాన ఉంది.

అమీనాబీ యింటికి ఆదం సాహెబ్ ఇంటి నుండి తూర్పుగా 60 గజాలు వెళ్ళి ఆ తరువాత ఉత్తరంగా తిరిగి 40 గజాలు వెళితే కట్టకు చేరుకోవచ్చు

అమీనాబీ యింటినుండి పడమరగా ఉన్న కట్టకు దారిలేదు. మహంకాళి చిన వెంకయ్య ఇంటిముందు నుండి కాలిబాట ఉన్నది.

ఆ దారి శిష్ఠా లక్ష్మీపతి యింటి ప్రక్కనుండి వెళ్ళదు. ఆయన చెల్లెలుగారి ఇంటి ప్రక్కనుండి వెళుతుంది. ఆదంసాహెబు ఇంటివెనుక ఉన్న సందుకు మహంకాళి చినవెంకయ్య వీటికి రాదు.

మహంకాళి వెంకయ్యకు ప్రత్యేక సందు లేదు.

"నేను అమీనాబీ యింటికి ఎప్పుడూ వెళ్ళను. అమీనాబీ ఇంటిముందుకు నేను వెళుతూవుంటాను. అక్కడ మా బావాయి ఆదంసాహెబు యిల్లు ఉంది. కాళ్ళు చేతులు కడుక్కోటానికి మాత్రం ఎప్పుడైనా సంపు దగ్గరకు వెళుతూ ఉంటాను పండగలకు, వారు పిలిచినప్పుడు ఆదంసాహెబు యింటికి భోజనాలకొరకు వెళుతూ ఉంటాను. దహనాలకుముందు 7 నెలల క్రింద భోజనానికివెళ్ళాను అమీనాబీని,గృహదహనాలముద్దాయినిఎప్పుడూ చూడలేదు అమీనాబీ ఇంటికి పడమరగా ఉన్న కట్టకు నేను ఎప్పుడూ వెళ్ళలేదు. ఆదం సాహెబు ఇల్లు కట్టి 7 సంవత్సరాలైంది. నేను 11 సంవత్సరాలనాడు నా ఇల్లు కట్టించాను. జహరాబీ ఇంటికి నేను ఎప్పుడూ వెళ్ళలేదు. ఆ పీ మా బీ ఇంటికి నేను వెళ్ళాను ఆదం సాహెబు ఇంటిముందు ఉత్తరాన నుండి దక్షిణానికి సరాసరి వసారా ఉన్నది. అలీమాబీ వున్న వసారాకు గోడలు కట్టి మూసివేయలేదు. అలీమాబీ ఇల్లు సుమారుగా 2½ గజముల పొడవు, 2 గజములు వెడల్పుఉన్నది.

నేను కమ్యూనిస్టుపార్టీకిగాని, కాంగ్రెసు పార్టీకిగాని అభిమానిని కాను. ఆ పార్టీల ఊరేగింపులకు, సభలకు నేనుఎప్పుడు వెళ్ళను కమ్యూనిస్టు ఆఫీసు బందరు లాకులవద్ద డ్రైవరుపేటలో ఉన్నది. సుందరయ్యచౌకలో రజాక్ కాఫీహోటలు ఉన్నది. అది భాస్కర రావు పేటకాదు. అది ఉన్నది భ్రమరాంబపురంలో. ట్రంకురోడ్డుకు తూర్పుగా భ్రమరాంబపురం ఉంది. పడమర ఉన్నది, భాస్కరరావుపేట పశ్చిమోత్తర దిశలో సుందరయ్యచౌకు వున్నది.

కాళికా గుడివద్ద కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు ఉంది. కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులు కూడా భ్రమరాంబపురంలో ఉన్నాయి. లాకులవద్ద కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు భ్రమరాంబపురానికి మధ్యలో డ్రైవరుపేట ఉన్నది. భ్రమరాంబపురానికి కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు అర ఫర్లాంగు దూరం ఉంటుంది. డ్రైవరుపేటకు పశ్చిమగా భ్రమరాంబపురం ఉన్నది. భ్రమరాంబపురానికి డ్రైవరుపేటకు మధ్య రోడ్డు ఉంది. పార్టీ ఆఫీసు రోడ్ ప్రక్కగా ఉంది.

1, 2, 3 ముద్దాయిలతోనాకుపరిచయంలేదు. వారిని ఎరుగుదును. పేటలో ఉంటున్నారు కనుక నేనువారిని ఎరుగుదును వెంకటరత్నం కమ్యూనిస్టు పార్టీకి చెందిన వ్యక్తి. తతిమ్మా వారి సంగతి నాకు తెలియదు. ఆదం సాహెబ్ ఇంటికి తూర్పుగా నా ఇల్లు ఉన్నది. ఆదం సాహెబ్ ఇల్లు అంటుకున్న రెండు, మూడు నిమిషాలకు మా ఇల్లు అంటుకుంది. గాలి మా ఇంటివైపు వీస్తూంది.

ఆదంసాహెబ్ ఇంటికి నిప్పు అంటుకోగానే మా ఇంటికి వెళ్ళి పిల్లలతో బయటకువచ్చాను ఆతరువాతకట్టమీదకువెళ్ళాను. ఆదంసాహెబ్ ఇల్లు తగులబడిపోయినపుడు అక్కడ నేనేమీ జాగ్రత్తలు చేయలేదు మంటరాగానే మాఇంటి ముందు రోడ్డు మీదకువెళ్ళి చూచాను. వెంటనే అప్పుడు ఇంటికి వెళ్ళి పిల్లలతో బయటకు వచ్చేశాను. 9 వ తేదీ రాత్రి 9 గంటల నుండి యిళ్ళు కాలుస్తారని నేను విన్నాను. ఇళ్ళు కాలుతుండగా 40 మంది దాకా గుమిగూడారు. పోలీసువారుకూడా వచ్చారు. వీరిలో సబ్ ఇన్‌స్పెక్టరు, కానిస్టేబుల్, వెంకటరత్నంగారు ఉన్నారు. ఇళ్ళు కాలకముందు ఎవరూ రాలేదు.

ఇళ్లు కాలుతున్నప్పుడు నేను అదుర్దాలో ఉన్నాను, అందుచేత 40 మంది ఎవరయినదీ చూడలేదు. ఇళ్ళు కాలుతున్నప్పుడు తనిఖీ చేసే అవకాశం నాకు లేదు.

"ఇళ్ళు తగులబడిపోయే ముందు, నాలుగు రోజుల ముందు నేను సంపుదగరకు వెళ్ళాను. నా యింటి గుమ్మం అమీనాబీ ఇంటికి 10 గజాల దూరం వుంది.

ప్రశ్న: నీవు కమ్యూనిస్టుపార్టీ అభిమానివి కనుక. ముద్దాయిలు కమ్యూనిస్టులు గనుక నీవు కొన్ని అబద్ధాలు చెప్పావు?

సాక్షి: నేను కమ్యూనిస్టుపార్టీ అభిమానిని కాదు.

ముద్దాయిల తరఫున శ్రీ శ్రీనివాసమూర్తి సాక్షిని క్రాస్ పరీక్ష చేశారు. శ్రీ శ్రీనివాసమూర్తి ప్రశ్నకు పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఉద్రేకంలో అభ్యంతర చెపుతుండగా, ఆ విధంగా ఉద్రేక పడటంతగదని, ప్రశాంతంగా జరగాలని జడ్జి అన్నారు.

## కృష్ణలంక రెండవ కేసు:

ముద్దాయి తరఫున శ్రీ పిన్నమనేని లింగయ్యచౌదరిగారి ప్రశ్నలకు అబ్దుల్ గఫూర్ ఇలా అన్నారు.

'నేను తాపీ మేస్త్రీపని చేస్తూ ఉంటాను కాంట్రాక్టు [illegible] చేస్తాను.

ఆదం సాహెబుగారి ఇంటికి వెనుక రెండవ ఇంటిలో దహనాలకు ముందు 6 మాసాలనుండి నేను ఆ ఇంటిలో ఉంటున్నాను. నా ఇంటికి ముందు ఆదం సాహెబ్ ఇల్లు (రెండు విభాగాల పాక) ఉంది. ఈ యిల్లు మూడు భాగాలుగా ఉన్నది. దక్షిణపు పక్క గదిలో ఆదం సాహెబు, ఆయన భార్య పకీరుబీ ఉన్నారు. దానికి ఆనుకొని ఉత్తరాన ఉన్న భాగంలో జహరాబీ, ఆమె కొడుకు. మూడవ భాగంలో ఆదంసాహెబు మొదటి భార్య ఉన్నారు. ఆ మూడవభాగంలో ఎడమ ప్రక్కన అమీనాబీ, తూర్పున మొదటి భార్య ఉన్నారు.

మా ఇంటికి దక్షిణవైపు కమ్ముల రామారావు ఇల్లుంది. రామారావు, ఆదం యిళ్ళకు మధ్య దడి ఉన్నది. ఆదంసాహెబు ఇంటికి రామారావు ఇంటి దడికి గజం దూరం ఉంటుంది. ఆదం ఇంటిచూరు అర్ధగజం ఉంటుంది. కమ్ముల రామారావు ఇంటికి దక్షిణ ప్రక్కన లక్ష్మీపతిశాస్త్రి ఇల్లుఉంది. శాస్త్రి ఇంటినుండి తూర్పువైపుకు రావటానికి దారి లేదు. రామారావుఇల్లు తూర్పువైపుకు శాస్త్రి ఇల్లు పడమరకు తిరిగిఉన్నాయి. శాస్త్రి ఇంటి ముందు ఉత్తరంగా పడమరవైపున సంపు ఉంది. లక్ష్మీపతిశాస్త్రి ఇంటినుండి అమీనాబీ ఇంటిని చూడటం సాధ్యంకాదు.

"శాస్త్రిగారి ఇంటికిఉత్తరంగా ఒక గొయ్యి. దానికి ఉత్తరంగా, ఒక ఇల్లు ఉంది. ఆఇంట్లో శాస్త్రిగారి అల్లుడు కూతురు ఉంటారు. అది వారియిల్లే.

"నాయింటికి ఉత్తరం వైపున బోరింగ్ సంపు ఉంది. సంపుకు, అమీనాబీ ఇంటికి మధ్య మూడు గజాల దూరం ఉంది. అమీనాబీ ఇంటికి నా ఇంటికి మధ్య మూడు గజాలదూరం ఉంది. అమీనాబీ ఇంటి ముందు మాఇంటికి ఉత్తరంగాఉన్న సంపును మేం వాడతాం.

అమీనాబీని తరచు చూస్తూ ఉంటాను. ఆమె పెనిమిటి తాపీపని చేస్తాడు. దహనాలకు ముందు ఆదం సాహెబ్ ఇంటిలోకి అమీనాబీ వచ్చి నాలుగు నెలలయింది. అంతకు ముందు మహంకాళి వెంకన్న యింట్లో 2 సంలు ఉంది. నేను అంతకుముందు మా అన్నయ్య ఇంటిలో ఉండేవాడిని. 1962 ఎన్నికలకు నేను ఆ పేటలోనే ఉన్నాను. అమీనాబీ కమ్యూనిస్టు పార్టీలో తిరగలేదు. కమ్యూనిస్టు పార్టీకి ఓటువేయమని ఇతరులను ఆమె అడగలేదు. 1962 ఎన్నికలలో దలసాని వెంకటరత్నం భ్రమరాంబపురం వార్డునుండి పోటీచేశాడు. ఆయన తరఫున అమీనాబీ పని చేయలేదు.

ప్రశ్న: అమీనాబీ ఏమిపనిచేస్తుంది?

సమాధానం: రెండుసేర్ల బియ్యంతో అట్లు పోసి అమ్ముకుంటుంది దీనివల్ల రెండు, మూడు రూపాయల వ్యాపారం చేస్తుంది,

ప్రశ్న: ఆమె ముఖ్యంగా అమ్ముకునే చోటు ఎక్కడ?

సమాధానం: బట్టలు ఉతికేచోట. చిన్న పిల్లలు ఆమె ఇంటికివచ్చి అట్లు తింటూంటారు.

ప్రశ్న: అట్లు తినడానికి ఆమె ఇంటికి హోటలకుమాదిరిగా ఎవరైనా వస్తారా?

సమాధానం: ఆవిధంగా పెద్దవారు ఎవరూ రారు.

ప్రశ్న: అమీనాబీ ఇంటికి సైకిలు మీద రావటానికి అవకాశం ఉందా?

సమాధానం: లేదు. ఆమె ఇంటికిరావాలంటే దక్షిణంగా తిరిగి రావాలి. ఎప్పుడు పడితే అప్పుడు పైవారు అక్కడకు రావడానికి వీలు లేదు. ఎందువల్లనంటే ఆదం ఇంట్లో ఘోషా ఉంది.

"జూన్ 10వ తేదీ ఉదయం 9-10 గంటల ప్రాంతంలో ఇళ్ళు తగులబడ్డాయి. నా 9 వ తేదీ నుండి నేను ఖాళీగా ఉన్నాను. ఇంటి దగ్గరే ఉంటున్నాను.

అమీనాబీ పెనిమిటి 10 వ తేదీన ఇంటి దగ్గరే ఉన్నారు. అతను 9 వ తేదీన పనిలోకి వెళ్ళలేదు. 9 వ తేదీన పనినుండి సాయంకాలం 6 గంటలకు తిరిగివచ్చాడు. అప్పటి నుండి ఇంట్లోనే ఉంటున్నాడు. అమీనాబీ యింట్లో ఆమె, ఆమెభర్త, మూడేటి కూతురు కొడుకు ఉంటున్నారు.

"అబ్దుల్ రజాక్‌ను ఎరుగుదును. అతను లారీ డ్రైవరు. కాఫీహోటలు, సైకిల్‌షాప్ కూడ అతనికి ఉన్నాయి. రజాక్, అతని తమ్ముడు వేరువేరుగా ఉంటున్నారు.

ప్రశ్న: ఈ ముద్దాయి ఎప్పుడైనా అమీనాబీ ఇంటికివచ్చి అట్లు తినడం చూశావా

సమాధానం: ఎప్పుడూ చూడలేదు.

ప్రశ్న: 10 వ తేదీన ఇళ్లుతగులబడిపోయినపుడు ఎక్కడ వున్నావు?

సమాధానం: ఇంటి దగ్గర ఉన్నాను.

ప్రశ్న: ఎవరెవరు ఉన్నారు.

సమాధానం: నేను, నా భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నాం.

ప్రశ్న: ఇళ్ళు తగలబెడతారని అనుకుంటున్నారా?

సమాధానం: ఇళ్ళు తగులబడతాయని అనుకున్నాను.

"10 వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ వెంకటరత్నం సబ్ ఇన్‌స్పెక్టరు రాయన్న మరి కొంతమంది పోలీసులు ఆదం యింటికి తూర్పు ప్రక్కగా ఉన్న రోడ్డుమీద వెళ్ళటం చూశాను. భయపడవలసిన పని లేదని పోలీసు బందోబస్తు జరిగిందని, ఇళ్ళు ఖాళీ చేయవలదని వెంకటరత్నం బూరలో చెప్పడం విన్నాను.

'నా భార్య, అమీనాబీ ఆదం భార్యలు ఇద్దరు, వారి పినతల్లి కమ్ముల రామారావు ఇంట్లో ఆడవాళ్లు కూడ దడికి చాటుగా నిలబడి ఇది విన్నారు. వెంకటరత్నం వగైరాలు వెళ్ళి పోయిన తరువాతరోడ్డుమీదకువచ్చిమాటలాడుకున్నారు. నేను ఇంటిలోకి వెళ్ళిన 10 నిమిషాలకు ఇళ్లు తగుల బడుతున్నాయని పరుగెత్తుకుంటూ వస్తున్నారు. నేను బయటకువచ్చాను. అప్పుడు మా అమ్మాయి నిద్ర పోతోంది. ఇల్లు తగులబడి పోతున్నాయని అప్పుడు నేను మా అమ్మాయిని తీసుకుని బయటకువచ్చాను నేను రోడ్డుమీదకు వచ్చేటప్పటికి మా యిల్లు అంటుకుంది. అప్పుడు అమీనాబీ భర్త ఉత్తరంవైపు నుండి వచ్చారు. ఆ తరువాత పోలీసులు వచ్చారు.

ప్రశ్న: అప్పుడు అతను ఏంచేశాడు?

సమాధానం: సంపుదగ్గర ఉన్న మందాళ్ని తీసుకొని ఆయన నాతోపాటు వచ్చారు. కట్టపైకి వెళ్లాం.

ప్రశ్న: వెంకటరత్నంతో పాటు రెండు మూడు ముద్దాయిలు అటువచ్చారా?

సమాధానం: లేదు.

"మేం కట్టమీదికి వెళ్ళిన తర్వాత 10 నిమిషాలకు అమీనాబీ కట్టమీదికి వచ్చింది. రెండు రోజులు నేను కట్టమీదనే ఉన్నాను. ఆ తరువాత మా అన్నగారి ఇంటిదగ్గర పాకవేసుకొని వున్నాను.

అమీనాబీ, ఆమెభర్త సాయంకాలం 6 గంటలవరకు కట్టమీదనే ఉన్నారు. తగులపడిన తరువాత సాయంత్రం 6 గంటలకు, రాయన్నగారు, సి ఐ.డి ఇనస్పెక్టరుగారలు వచ్చారు. 4 గంటలకు జిల్లా కలెక్టరు, సబ్ కలెక్టరు, పిరిన్ రాజుగారు, డాక్టరు దలపతిరావుగారు, ఉగాదిరావుగారు, బాలిరెడ్డిగారు వచ్చి ఇళ్ళు ఎలా తగులబడి పోయాయని అడిగారు.

ప్రశ్న: ఈ సందర్భంలో ఎప్పుడైనా జిల్లా సూపరింటెండెంట్ వచ్చారా?

సమాధానం: 11 వ తేదీన ఇళ్లు తగులబడిన చోటుకు ఆయన వచ్చారు,

వారి వెంట రాయన్నగారు. సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరుగారు వచ్చారు ఎలా తగులబడి పోయాయని సూపరింటెండెంట్‌గారు అడిగారు. అప్పుడు వారితోపాటు ఉగాది, జి. యస్ రాజుగారు (పిరిన్ రాజు) బాలిరెడ్డిగారు, మునిసిపల్ చైర్మన్ ఖుద్దూస్‌గారు, లక్ష్మీపతి శాస్త్రి కూడ ఉన్నారు 11 వ తేదీన నన్ను, గౌస్‌ను మా ఆడవాళ్ళను, మహంకాళి వెంకయ్య, కమ్ముల రామారావు, తిరపతమ్మగార్లనుఎలా తగులబడి పోయాయని వారు విచారించారు. 10 వతేదీన జిల్లా కలెక్టరు వీరినే విచారించారు.

10 వ తేదీన జిల్లాకలెక్టరు వచ్చినపుడు అమీనాబీ కట్టమీద ఉన్నది ఆమెనుకూడ జిల్లాకలెక్టరు విచారించారు,

ప్రశ్న: ఫలానా వారి మూలంగా ఇది జరిగిందని తెలిసిందా

సమాధానం: తెలియదు.

ప్రశ్న: ఎవరైనా బాధ్యులని విన్నావా?

సమాధానం: లేదు

అమీనాబీ దగ్గరకు సాయంకాలం ఆమె మరది మస్తాన్‌వచ్చి అమీనాబీని, అమీనాబీ భర్తను వారి పిల్లలను తన ఇంటికి తీసుకు వెళ్ళారు. మస్తాన్ పోలీసుకంట్రోలురూములో పనిచేస్తాడు.

"13వ తేదీన ఉదయం శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు కృష్ణలంక వచ్చారు ఆయనతోపాటు ఖద్దూస్, బెజవాడ కలెక్టరు (సబ్ కలెక్టరు), జి. యస్. రాజుగారు. దలపతిరావుగారు, ఉగాదిరావుగారు, బాలిరెడ్డిగారు, కనక సీతారామయ్యగారు. లక్ష్మీపతిశాస్త్రిగారు వచ్చారు.

ప్రశ్న: లక్ష్మీపతి శాస్త్రి ఎన్నికల్లో ఏవైపు పనిచేశాడు.

సమాధానం: ఎప్పుడు కాంగ్రెస్‌కే ఆయన పని చేసాడు.

ఎలా తగులబడి పోయాయని మంత్రిగారు ప్రశ్నించారు నన్ను కూడా ప్రశ్నించారు. ఈ విధంగా విచారించటం నన్ను మూడవ సారి.

ప్రశ్న:- అమీనాబీతో 10 వ తేదీ సాయంత్రం వెళ్ళిన తర్వాత ఎప్పుడైనా కనిపించిందా?

సమాధానం: 14వ తేదీన ప్రొద్దున మునిసిపల్ ట్రావెలర్స్ బంగాళాలో కనిపించింది.

ప్రశ్న: నీవు అక్కడకు ఎందుకు వెళ్ళావు?

సమాధానం:- హైదరాబాదు నుండి వచ్చిన సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు నన్ను పిలిపించారు. నన్ను, సహజాని, ఆదం సాహెబు, మహంకాళి వెంకయ్య, తిరపతమ్మ, ఆదం, ఇద్దరు భార్యలను మునిసిపల్ ట్రావెలర్స్ బంగళాకు 14 వ తేదీ ఉదయం రావలసిందిగా 13 వ తేదీ సాయంత్రం ఆయన వచ్చి చెప్పి వెళ్ళిపోయారు. మేమంతా అక్కడకు వెళ్ళాం.

ప్రశ్న: అక్కడ ఎవరున్నారు?

సమాధానం: సి. ఐ. డి. సబ్ ఇన్‌స్పెక్టరు రంగారావుగారు. ఇన్‌స్పెక్టరు సత్యనారాయణగారు, ఇంకా మరికొంతమంది ఉన్నారు ఉగాదిరావు, కనక సీతారామయ్య, లక్ష్మీపతి శాస్త్రి బాలిరెడ్డిగార్లు కూడా అక్కడ ఉన్నారు. అమీనాబీ ఆమె పెనిమిటి కూడా అక్కడే ఉన్నారు.

ప్రశ్న: మిమ్ములను విచారించినపుడు ఈ దహనాలకు బాధ్యులెవరైనా [illegible] తెలిసిందా?

సమాధానం: తెలియదు

14 వ తేదీ ఉదయం 7 గంటలకు నన్ను ఆదంసాహెబును కృష్ణలంకవెళ్లి, మోహన్ హమీదులను తీసుకురావలసిందిగా పోలీసులను ఇచ్చి ఇన్‌స్పెక్టరు హుస్సేన్ పంపారు. మోహన్ అక్కడ లేడు. హమీద్ వచ్చాడు. పబ్లిక్ ప్రాసిక్యూటరు క్రాస్ పరీక్షలో సాక్షి ఇలా సమాధానమిచ్చారు:

"మా అన్నయ్య, హుస్సేన్‌లు నన్ను కోర్టుకు రమ్మని అడిగారు"

ప్రశ్న: నిన్ను కోర్టుకు తీసుకురమ్మని వారితో ఎవరు చెప్పారు?

సమాధానం: నాకు తెలియదు.

ప్రశ్న: నీవు కోర్టుకు వెళ్ళి ఏమని చెప్పాలో చెప్పారా?

సమాధానం: నాతో ఏమీ చెప్పలేదు.

ప్రశ్న. కోర్టుకు వచ్చేముందు ఎవరినైనా కలుసుకున్నావా?

సమాధానం: ఎవరినీ కలుసుకొనలేదు సరాసరి వచ్చాను.

ప్రశ్న: నీతోపాటు ఎవరు వచ్చారు?

సమాధానం: వారిద్దరు. మా అన్నయ్య హుస్సేన్‌లు వచ్చారు

ప్రశ్న: దారి ఎవరినైనా కలుసుకున్నారా?

సమాధానం: నాకు తెలియదు.

ప్రశ్న: ఆదాంకు, నీకు బంధుత్వంఉన్నదా?

సమాధానం: బంధుత్వం లేదు ఇంటికి రాకపోకలు లేవు. ఆదం ఇల్లు కట్టినప్పుడు నేను మా అన్నయ్య ఇంట్లో ఉన్నాను

ప్రశ్న: లక్ష్మీపతిశాస్త్రి అల్లుని పేరేమిటి?

సమాధానం: నాకు తెలియదు.

ప్రశ్న: నీవు లక్ష్మీపతిశాస్త్రిగారి ఇంటికి గాని, వారి అల్లుడిగారి ఇంటికిగాని ఎప్పుడైనా వెళ్ళావా?

సమాధానం: వెళ్ళలేదు వారి ఇళ్ళల్లో ఎవరెవరు ఉంటారో చూసాను. కట్టకు తూర్పుగా ఉన్న కృష్ణ యింటికి నేను వెళ్ళుతుంటాను. ఆ ఇంటినుండే వారు కనిపిస్తారు.

"నేను కమ్యూనిస్టుపార్టీలో ఎప్పుడూ పనిచేయలేదు. మా ఇంటి ప్రక్కన ఎవరూ కమ్యూనిస్టుపార్టీలో పనిచేయరు. కమ్యూనిస్టు సభలకు, ఊరేగింపులకు నేను ఎప్పుడూ వెళ్ళలేదు. చుట్టుప్రక్కల ఉన్నవారు ఎవరు వెళ్లారో తెలుసు

ప్రశ్న: నీకు దివ్యదృష్టి ఉన్నదా?

జడ్జి: అదేమి ప్రశ్న?

ఏమో ఈ రోజులలో కూడా మహాత్ములున్నారేమోనని ప్రశ్నించానని పబ్లిక్ ప్రాసిక్యూటర్ అన్నారు.

"నేను ప్రతి రోజు ఉదయం పనిలోనికి 8 గంటలకు వెళ్ళి, పనిలేకపోతే మధ్యాహ్నం 12 గంటలకు వచ్చి, 2 గంటలకు మరల పనిలోనికివెళ్ళితాను తిరిగి సాయంకాలం 6 గంటలకు ఇల్లు చేరుతాను.

"గృహదహనాలకుముందు [illegible] ముందు మే దినోత్సవాలు జరిగాయి".

ప్రశ్న:- నీవు అమీనాబీ ఇంట్లో ఎప్పుడైనా అట్లు తిన్నావా?

సమాధానం - ఎప్పుడూ తినలేదు

ప్రశ్న: నీవు ఉదయం టిఫిన్ తింటావా?

సమాధానం: తింటాను. గవర్నరుపేట హోటలులో,

"నాకు సంవత్సరానికి 6 మాసాలు పని ఉంటుంది చాలా ఇళ్ళు కట్టాను. మహమ్మదాలీ కూడా పనివాడే. అతను దినభత్యం మీద పనిలోకి వెళతాడు

"నేను మా ఇంటి దగ్గర వున్నప్పుడు అమీనాబీ ఇంటికి ఎవరెవరు వస్తారోచూస్తాను మా ఇళ్ళు కాలినపుడు, మా పిల్లలను, పడమరగాఉన్న కట్టమీదకు చేర్చాను

"జిల్లా కలెక్టరు వచ్చి అందరినీ విచారించి వెళ్ళిపోయారు నేను కూడ ఆయన్ను కలుసుకున్నాను. నన్ను వారు విచారించారు. అదే విధంగా జిల్లా సూపరింటెండెంటుగారు వచ్చినపుడు కూడ విచారించారు సబ్ ఇన్‌స్పెక్టరుతోగాని, సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరుతోగాని నాకుగా నేను వారి దగరకు వెళ్లి నేనేమీ చెప్పలేదు. రాయన్నగారితో 10 వ తేదీ సాయంకాలం నేను మాట్లాడినపుడు ఆయనతోబాటు యూనిఫాంలేని పోలీసులు కూడ ఉన్నారు,

"అమీనాబీ తన సామానును కట్టపై మా సామాను ప్రక్కనే పెట్టుకొంది. అమీనాబీతో నేను మాట్లాడలేదు ఆమె భర్త మహమ్మదాలీతో కూడా మాట్లాడలేదు

ముఖ్యమంత్రిగారు నన్ను, నాదగ్గర వారిని విచారించారు. అమీనాబీని ముఖ్యమంత్రి విచారించలేదు ఎన్నికలలో కాంగ్రెస్ వారితోపాటు తిరగను కాంగ్రెసు ముఖ్యనాయకులు తెలుసు మిగతావారు తెలియదు మున్సిపల్ బంగళాలో నన్ను 5 నిమిషాలపాటు విచారించారు, నా భార్యను కూడా 5 నిమిషాలపాటు విచారించారు ఆ తరువాత మేము వెళ్ళిపోయాం.

"మహమ్మదాలీ, అమీనాబీలను ఎవరు వచ్చారో చూడలేదు వారు ఎవరు వెళ్ళారో కూడ నాకు తెలియదు 13 వ తేదీరాత్రి వీరిద్దరినీ అక్కడకు తీసుకొచ్చినట్లు మహమ్మదాలీ 14 వ తేదీ ఉదయం నాతో చెప్పాడు

ప్రశ్న: ముద్దాయిల తరఫున అభిమానంతో ఈ సాక్ష్యం చెప్పావా?

సమాధానం: లేదు.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ స్టాఫ్ రిపోర్టరు శ్రీ జి. మహదేవన్‌ను ముద్దాయిల తరఫున న్యాయవాది శ్రీ లింగయ్య చౌదరి క్రాస్ పరీక్ష చేశారు.

మహదేవన్ ఇలా చెప్పారు:

'నేను ఇండియన్ ఎక్స్‌ప్రెస్ చీఫ్ రిపోర్టరును. 10 వ తేదీన కృష్ణలంకలో గృహదహనాలప్పుడు విజయవాడలో నేను ఉన్నాను. గృహదహనాల వెంటనే నేను అక్కడకు వెళ్ళాను 2-30 గంటల వరకు అక్కడ ఉన్నాను.

తరువాత నేను సాయంత్రం 6-30 గంటలకు అక్కడకు వెళ్ళాను. అధికారులు కృష్ణలంకను సందర్శించినట్లు నేను విన్నాను.

"సర్దార్ హుస్సేన్ పోలీసు సూపరింటెండెంటు, విజయవాడలో సబ్‌కలెక్టరు ఎస్. ఎ. రాఘవన్, ఎ. ఎస్. పి. శ్రీ ఆర్. కె. శరణ్యన్ సాయంకాలం 7-30 నేను వరకు కృష్ణలంకలో ఉన్నారు. కృష్ణ కరకట్టపై అగ్ని బాధితులు గుమిగూడారు. పత్రికా విలేకరిగా నేను సమాచారాన్ని సేకరిస్తున్నాను. ఆ రోజున ముద్దాయిలను చూడలేదు. 15 వ తేదీన చూశాను, గృహదహనాలకు పూర్వం అప్పుడప్పుడు ముద్దాయిలను చూశాను.

"11 వ తేదీన తిరిగి కృష్ణలంక వెళ్లాను, సూపరింటెండెంట్, కలెక్టరు ఇన్‌ఛార్జి, సబ్ కలెక్టర్లను ఇతర అధికారులను కృష్ణలంక సందర్శించటం చూశాను. వారు దర్యాప్తు జరిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు వారు కృష్ణలంక వదలి వెళ్ళారు. నా బాధ్యత ననుసరించి అనేకమంది అధికారులను నేను కలుసుకున్నాను. సేకరించిన సమాచారాన్ని పత్రికకు నివేదించాను చీఫ్ రిపోర్టరుగా నేను సేకరించిన దానిని పత్రికలు ప్రచురించాయి. నేనుసేకరించిన సమాచారాన్నిబట్టి, విచారణను బట్టి దర్యాప్తు జరిపిన అధికారులు, ఈ గృహదహనాలప్రమాదవశాత్తుజరిగినట్లుగా నిర్ధారణకు వచ్చినట్లు తెలిసినదని నేను రిపోర్టు చేశాను. 12వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడ వచ్చారు ఆయనతోపాటు మరో ఇద్దరు మంత్రులు కూడా వచ్చారు శ్రీ బ్రహ్మయ్య కూడ విజయవాడ సందర్శించారు. నేను ఆయనను చూడలేదు, ముఖ్యమంత్రి 13వ తేదీ ఉదయం కృష్ణలంకను సందర్శించారు. మధ్యాహ్నం 1-30 గంటలకు విజయవాడ నుండి ఆయన వెళ్ళిపోయారు. చాలమంది స్థానిక కాంగ్రెసు నాయకులు కూడా ఆయనతో పాటు ఉన్నారు. శ్రీ జి యస్. రాజు, డాక్టర్ దలపతిరావుగారలు కూడా నాకు తెలుసు. శ్రీ దలపతిరావు శాసన సభ్యులు. శ్రీ రాజు అప్పటికే పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు కమ్యూనిస్టులే కాల్చారని గృహదహనాలకు కాంగ్రెసు నాయకులు చెప్పినట్లు నేను వినలేదు. ముఖ్యమంత్రిని నేను మధ్యాహ్నం ఒంటిగంటకు స్టేట్ గెస్టుహౌసులో కలుసుకున్నాను. ముఖ్యమంత్రిని కలిసినపుడు ఏ. టి. జి ఆంధ్రజ్యోతి, హిందూ, విశాలాంధ్ర విలేకరు లున్నారు. కృష్ణలంకలో జరిగిన గృహదహనాలు ఉద్దేశ పూర్వకంగా తగులబెట్టబడినవిగా ముఖ్యమంత్రి చెప్పారు ఆసమయంలో పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ నంబియార్ కలవులో ఉన్నారు. జూన్ 15 వ తేదీన ఉదయం ఆయన విజయవాడ వచ్చినప్పుడు నేను కలుసుకున్నాను.

ఐ. జి. పి. వచ్చిన తరువాత కొత్త పోలీసు సూపరింటెండెంట్ బాధ్యతలను స్వీకరించారు. ఆఫీసులో న్యూస్ ఎడిటర్ తరువాత నా పదవే ముఖ్యమైనది. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ అనంతరామన్ కూడా ఉన్నారు.

12 వ తేదీ నుండి 18 వ తేదీ లోపు విజయవాడలో కొన్ని అగ్ని ప్రమాదాలు సంభవించాయి ఆ సమయంలో పట్టణంలో పెద్ద భయాందోళనలు వ్యాపించాయి.

అనంతరం పబ్లిక్ ప్రాసిక్యూషన్ న్యాయవాది శ్రీ కె. వి. రాఘవయ్య క్రాస్ పరీక్ష చేశారు సాక్షి ఇలా చెప్పారు:

"జూన్ 11 న ఎక్స్‌ప్రెస్‌లో పడిన వార్త నేను రిపోర్టుచేసినదే. విచారణకు సాగుతున్నదని, కారకు నిర్ణయం జరగలేదని జిల్లా పోలీసు సూపరింటెండెంటు సర్దార్ హుస్సేన్ పత్రికాప్రకటనలో పేర్కొన్నారని, ఈ ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినవేనన్న రిపోర్టు ఇచ్చాను.

# ఆర్. టి. సి. కార్మిక సమ్మె అనివార్యం

## కార్యదర్శివర్గ సమావేశం చర్చ: కార్యక్రమం నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబరు 10

ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘ కార్యదర్శివర్గం సమావేశం శ్రీ మగ్దుం మొహియుద్దీన్ అధ్యక్షతన నేడిక్కడ జరిగింది. సమ్మె నోటీసుయిచ్చిన తరువాతి పరిణామాలను సమావేశం చర్చించింది. సమ్మె అనివార్యం అవుతుందనే అభిప్రాయానికి వచ్చారు.

ఈ దిగువ కార్యక్రమం నిర్ణయించారు:

ఆర్. టి. సి. కార్మికులు తమ తమ ప్రాంతాలలో సెప్టెంబరు 11, 12, 13 తేదీల్లో ఏ రెండు రోజులలోనైనా తమ తమ పని కేంద్రాలవద్ద ప్రదర్శనలు జరపాలి.

14 వ తేదీన ఊరేగింపులతో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరపాలి. స్థానిక ట్రేడ్ యూనియన్ నాయకులను ప్రజాసంస్థల నాయకులను ఆహ్వానించి సభలు సమావేశాలు జరపాలి,

మేనేజిమెంటు ప్రతిపాదనపై రాజీ సంప్రదింపుల సమావేశం 12 వ తేదీన ప్రారంభమవుతుంది ఈ సమావేశంలో జరిగే సంభాషణల సరళిని బట్టి, పరిణామాలను బట్టి, కార్యదర్శి వర్గం అప్పుడు నిర్ణయాలు తీసుకుంటుంది.

విద్యుచ్ఛక్తి శాఖ, పి. డబ్ల్యు శాఖ కార్మికులు సాగిస్తున్న పోరాటాన్ని బలపరుస్తూ వీరి పోరాటానికి రాష్ట్రంలోని కార్మిక సంఘాల వారందరూ సహాయాన్ని, సానుభూతిని అందచేయాలని కోరుతూ, సమావేశం మరో తీర్మానం చేశారు.

స్థానిక సైకిలు వర్క్‌షాపు కార్మికుల సమ్మెలను బలపరుస్తూ ఇంకో తీర్మానం చేశారు.

## వైమానికుల సమ్మె నోటీసు ఉపసంహరణ

### తమకోర్కెలు నంగీకరించినందున

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

భారత వాణిజ్య వైమానికుల సంఘ ప్రధాన కార్యదర్శి కెప్టెన్ టి. టి. సేన్ నేడిక్కడ ఒక ప్రకటన చేస్తూ 12 గంటలు సమ్మె చేయడానికి తాము యిచ్చిన నోటీసును ఉపసంహరించు కుంటున్నట్లు తెలియజేశారు. వైద్యరీత్యా వైమానికుడుగా పనిచేయనర్హుడని ఎంచబడిన కెప్టెన్ వీరసింగ్ కల్రాకు వైద్య సహాయం చేయడానికి ప్రభుత్వం అంగీకరించినందున, పౌర విమానశాఖ కార్యదర్శి శ్రీ వి. శంకర్ ఈ విషయాన్ని తమకు తెలియజేసినందున తమ సమ్మె నోటీసును ఉపసంహరించుకుంటున్నట్లు శ్రీ సేన్ తెలియజేశారు.

## శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్యంలో మరికొంత మెరుగు

చండీగర్, సెప్టెంబరు 10

ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు మాట్లాడటంతోబాటు చిన్నచిన్న మాటలు వ్రాయగల్గుతున్నారని చండీగర్‌లోని ప్రభుత్వ వైద్యసంస్థనుండి ప్రకటన వెలువడింది.

కారు ప్రమాదం వలన తలకు తీవ్రమయిన గాయాలు తగులగా మే మాసంలో ఆయన ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

# లోక్ సభలో కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్: ఆహార విధానంపై ఓటింగ్ సందర్భంలో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ఆహార సమస్యపై 15 గంటలపాటు సాగిన చర్చల అనంతరం నేడులోక్ సభలో ప్రభుత్వ ఆహార విధానాన్ని 201-34 ఓట్లతో ఆమోదించారు.

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం చర్చకు రానున్న తరుణంలో ప్రభుత్వ ఆహార విధానాన్ని ఆమోదించమని కోరటం సరికాదని ప్రకటించి కమ్యూనిస్టు(గ్రూపు) సభ్యులు సభనుండివెళ్లిపోయారు

ప్రతిపక్షంవారు ప్రజలలో విశ్వాసరాహిత్య స్థితిని కల్పించి, ఆహార సమస్యను క్లిష్టతరం చేశారని ఆహారమంత్రి చర్చను ముగిస్తూ వ్యాఖ్యానించారు.

ఈ [illegible] ఉత్పత్తిదారులనూ మాత్రమే గాక వ్యాపార వర్గాల్ని, రాష్ట్ర ప్రభుత్వాల్ని సైతం చుట్టివేసిందని ఆయన అన్నారు

మంత్రి తమపై యీ ఆరోపణ చేస్తున్నందుకు ప్రతిపక్ష సభ్యులు తమ అభ్యంతరం తెలిపారు.

'సభలోకూడా మీ ఆందోళన మానుకోరా' అని కాంగ్రెస్ సభ్యుడొకాయన అన్నారు,

### మానసిక ఆందోళన

ప్రతిపక్షాలు తమ ఆందోళన ద్వారా మానసికమైన ఒక ఆందోళన స్థితిని కల్పించాయి. వినిమయదారులూ, వర్తకులూ అంతా [illegible] కొట్టుమిట్టాడుతున్నారు, అని మంత్రి ఆరోపించారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర రాష్ట్రాలకు మాత్రమేగాక తమ రాష్ట్రాలలో సైతం వివిధ ప్రాంతాల మధ్య ధాన్యం రవాణాను నిలుపు చేశాయి. ఫలితంగా తరుగు ప్రాంతాలకు విపరీతమైన కటకట యేర్పడింది.

ప్రతిపక్షాల ఆందోళనను వినియోగించుకొని వర్తకులూ, నిల్వదారులూ ధాన్యాన్ని దాచి వేశారు.

పెద్ద పెద్ద వర్తకులేమో, పెద్ద ఉత్పత్తిదారులకు ఋణాలిచ్చి, వారి నిల్వలనుమార్కెట్‌లోకి రాకుండా అడ్డారు అని ఆయన అన్నారు.

అక్రమ నిల్వల సమస్య ఎక్కడా లేనే లేదని కొందరు సభ్యులుచేసిన వాదనను మంత్రి తిరస్కరించారు.

ఉదాహరణకు బెంగాల్‌లో 1963-64 లో 50 లక్షల 33 వేల టన్నుల వరి పండింది అయినా 40 లక్షల 41 వేల టన్నుల వడ్లు మాత్రం మార్కెట్‌లోకి వచ్చాయి.

కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్రాన్ని ఆదుకొని బియ్యం, గోధుమ నరుకులను దిగుమతి చేసింది ఆ రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా ముందుకు సాగుతూ వుంది అని ఆయన అన్నారు

వర్తకుల సహాయం లేకుండా ధాన్యం నిల్వలు సాధ్యమై వుండేవికావు.

ఆంధ్రప్రదేశ్‌లోనూ యీ యేడు 7 లక్షల టన్నులకు పైగా హెచ్చు వరి పంట పండింది, అయినా యితర రాష్ట్రాలకు దిగుమతులు తగ్గిపోయాయి అని ఆయన అన్నారు.

ఇదంతా గుత్తధనం సహాయంతోనే జరుగుతూ వుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుల అడ్డు సవాళ్ళ మధ్య శ్రీ సుబ్రహ్మణ్యంమాట్లాడుతూ "కమ్యూనిస్టు పద్ధతులను ప్రభుత్వ- దురదృష్టవశాత్తు అవలంబించలేదు"అని అన్నారు.

పరిస్థితి కుదుటపడుతుందని, యీ దశలో దేశప్రజలలో విశ్వాసం కలిగించాలని ఆయన అన్నారు.

పరిస్థితి, సాధారణస్థితికి రాగూడదనేది ప్రతిపక్షంయొక్క కోర్కెలా ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యం ఆరోపించటంతో కమ్యూనిస్టు సభ్యులు తమ తీవ్ర అభ్యంతరాన్ని తెలిపారు.

చర్చల సందర్భంలో సభ్యులు లేవదీసిన ప్రశ్నలకు సమాధాన మివ్వకుండా ఇటువంటి ఆరోపణలకు మంత్రి పూనుకునేపక్షంలో, వాటిని వినటానికి మేం సిద్ధంగాలేం అని శ్రీమతి రేణూచక్రవర్తి అన్నారు.

చర్చలో తలెత్తిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పాలి అని శ్రీ హిరేన్‌ముఖర్జీ డిమాండ్ చేశారు.

ప్రశ్నలకు సమాధానం చెప్పటం ఒక విషయం, తాము వినమని చెప్పటం మరొక విషయం అని స్పీకరు అన్నారు.

ఆ తరువాత, ఆహార ధాన్యాల ధరలు, సప్లయి, డిమాండ్ సూత్రం ప్రకారం నిర్ణయింపబడతాయనే స్వతంత్రపార్టీ వాదనను ప్రస్తావిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ఇలా అన్నారు.

"ఆహారంలాంటి ప్రాథమిక అవసరాలను తీర్చవలసిన బాధ్యతనుండి ఏ నాగరిక సమాజము తప్పించుకోలేదు సప్లయి, డిమాండు యొక్క సూత్రానికో, లేక వ్యాపారస్థుల అభీష్టాలకో దీనిని వదలలేం. మా బాధ్యతలనుండి మేం తప్పించుకోబోవటం లేదు. ఏమైనా మేం విఫలం చెందినట్లయితే. ఆ విషయాన్ని ప్రజలకు వివరించుతాం, మాపై తీర్పు చెప్పవలసింది ప్రజలే.

"రైతుకు గిట్టుబాటయే ధర ఉండాలనే మౌలిక విధానంతో సభలో ఏకగ్రీవమైన అభిప్రాయం ఉండటం నాకు సంతోషంగా ఉంది.

"ధరలను నిర్ణయించేందుకు వ్యవసాయ ధరల కమిషన్‌ను నియమించాలని అనుకున్నాం.

"ఉత్పత్తిదారులకు సరసమైనధర ముట్టేలా స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ప్రయత్నిస్తుంది." ఆహారధాన్యాల కొరత పరిస్థితిని తమ స్వప్రయోజనాలకు ఉపయోగించకుండా టోకు వ్యాపారస్తులను ఈ కార్పొరేషన్ నిరోధిస్తుంది

కార్పొరేషన్ నిర్మాణం జరిగిన తరువాత ప్రయివేటు వ్యాపారం యొక్క భవిష్యత్తు. దాని ప్రవర్తనా రీతిపైనే ఆధారపడి ఉంటుంది,

ఆహారధాన్యాలను కల్తీచేయటం లాంటి దౌర్భాగ్య పనులకు పూనుకుంటున్న వ్యాపారులను శ్రీ సుబ్రహ్మణ్యం విమర్శించారు.

## విద్యుచ్ఛక్తి ఉత్పత్తి బాధ్యతను కేంద్రం తీసుకునే సమస్య

### లోక్‌సభలో కె. యల్. రావు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని కేంద్రం ఆధ్వర్యాన అభివృద్ధిచేయటం భారత ప్రభుత్వం, ప్లానింగు కమిషన్ల విధానాలకు అనుగుణమైనదని కేంద్ర నీటిపారుదల,విద్యుచ్ఛక్తి మంత్రి డా॥ కె.ఎల్. రావు నేడు లోక్‌సభలో ప్రకటించారు.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలో అధిక తర బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం తీసుకునే విషయమై యింకా తుదినిర్ణయం తీసుకోబడలేదని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి వనరులు వివిధ రాష్ట్రాలలో సమాన గాలేనందువలన, పొదుపును దృష్టిలో పెట్టుకొని ప్రక్కనున్న రాష్ట్రాలలో వాడకానికికూడా కొన్ని రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలను నిర్మించటం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితులలో యితర రాష్ట్రాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేసేందుకు ఏయే రాష్ట్రాలలో నైతే విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రాలు నిర్మించబడ్డాయో, ఆ రాష్ట్రాలు అదనంగా ఆర్థికబాధలకు గురికావలసి వస్తున్నదని ఆయన తెలియజేశారు.

శ్రీమతి తారాకేశ్వరి సిన్హా ప్రశ్నకు సమాధానమిస్తూ ఒకే విద్యుచ్ఛక్తిరేట్లను నిర్ణయించే విషయమై ఒక కమిటీ పరిశీలిస్తున్నదని, కొద్దికాలంలో ఒకే విద్యుచ్ఛక్తి రేటును నిర్ణయించగలమని డా॥ కె. ఎల్ రావు అన్నారు.

# ధరలను అదుపు చేయుటలో ప్రభుత్వ వైఫల్యం: రాజ్యసభలో శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఒప్పుకోలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

గోధుమ, బియ్యం రవాణాల విషయమై ప్రస్తుతం వున్న జోన్ల విభజన విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నదనీ, త్వరలోనే నిర్ణయం తీసుకోగలదనీ కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న రాజ్యసభలో చెప్పారు.

ప్రస్తుతంవున్న జోనల్ విభజనను ప్రభుత్వం రద్దు పరుస్తుందా అన్న ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యంపై సమాధాన మిచ్చారు.

వేరొకరి ప్రశ్నకు సమాధానం ఇస్తూ ప్రభుత్వం తీసుకొన్న చర్యలు నిరుపయోగం అయి ఢిల్లీలో ధరలు పెరుగుతూనే వున్నాయనీ, ముందేమిచెయ్యాలో ఢిల్లీ కమిషనరుతో త్వరలోనే ఆలోచిస్తామనీ ఆయన అన్నారు.

అంతకుపూర్వం శ్రీ దరియా ప్రశ్నలకు శ్రీ బి ఆర్. భగత్ సమాధానం ఇస్తూ, అవసర వస్తువుల ధరలు పెరిగిన విషయాన్ని ప్రభుత్వం గమనించిందనిచెప్తూ తన్నివారణకై ఇంతవరకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలను పేర్కొన్నారు.

ధరవరలు విపరీతంగా పెరిగిపోవటంవల్ల ఆందోళన తెలుపుతూ పెక్కుమంది సభ్యులు ప్రశ్నలు వేశారు.

రుణగ్రస్తద్రవ్యవిధానమూ ప్రణాళికేతర వ్యయం పెరుగుదల ప్రధాన కారణము అని శ్రీ ఎ. బి. వాజపాయ్ చెప్పిన మాటను నిరాకరిస్తూ ఆర్థిక మంత్రి ప్రభుత్వ వ్యయాన్ని 70, 80 కోట్ల పరిమితికి తగ్గించేటందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పడాన్ని శ్రీ భగత్ వుదాహరించారు.

రుణగ్రస్త ద్రవ్యవిధానం ధరల పెరుగుదలకు కొంత కారణమైతే కావచ్చు. కాని, అవసర వస్తువులు కొన్ని ఏర్పుగా బజారులో దొరకడం లేదనేదికూడా మరువకూడదు" అన్నారు

### శ్రీ భూపేష్‌గుప్త

సట్టా వ్యాపారాన్ని, దొంగ నిలవలను, వ్యాపారంలో గుత్త ఆధిపత్యాన్ని, ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేశ్‌గుప్త వివరిస్తూ, ఈ నష్టకర ధోరణులమీద ప్రభుత్వం ఏలాంటి గట్టిచర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు

శ్రీ భగత్ సమాధానం ఇస్తూ ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వంచేపట్టడమూ, ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని, పంపకాన్ని కంట్రోలు చెయ్యడమూ వంటి చర్యలు ప్రభుత్వం తీసుకొన్నదన్నారు.

జనాభా పెరుగుదల, రక్షణవ్యయంపెరుగుదలవంటివి ధరల పెరుగుదలకు చాలా కారణాలు వున్నాయనీ, వాటన్నిటినీ వదిలి ఏ ఒకటి రెండింటికో ప్రాముఖ్యం ఇవ్వతగదనీ అన్నారు.

---

మలావీ ప్రధాని బాండా, రాజీనామా యిచ్చిన మంత్రులు అయిదుగురు స్థానే కొత్తవారిని తీసుకొన్నారు. విదేశ వ్యవహారాలశాఖ తానే తీసుకొన్నారు.

## విశ్వాసరాహిత్య తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

వ్యాపించిన అవినీతికి [illegible] మాత్రమే.

'కేరళ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా వచ్చిన అవినీతి సంబంధించిన ఆరోపణలపై విచారణ జరపటానికి ప్రభుత్వం నిరాకరించింది' అన్నారు.

"నిష్పక్షపాతమైన విచారణ జరిపించే పక్షంలో ఈ రకమైన కుంభకోణాలు(పంజాబ్, కేరళ) ఇతర ప్రాంతాలలోకూడ బహిర్గతమవుతాయి." అని శ్రీ చటర్జీ సవాలు చేశారు,

పాకిస్తాన్‌కు శ్రీ జయప్రకాశ్ నారాయణ ప్రతినిధి వర్గం వెళ్ళటాన్ని శ్రీ చటర్జీ ప్రస్తావిస్తూ, భారత దేశం లొంగిపోవటానికిగాను మార్గాన్ని సుగమం చేసే దుకు ప్రభుత్వ ఆశీర్వాదంతోనే ఆయన వెళ్ళారని విమర్శించారు.

ఒక వేళ అలా జరగని పక్షంలో, ప్రధాన మంత్రి విస్పష్టమయిన ప్రకటన ఒకటి చేయాలని శ్రీ చటర్జీ డిమాండ్ చేశారు.

"షేక్ అబ్దుల్లా, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, పశ్చిమదేశాలు ఎన్ని కుతంత్రాలు పన్నినప్పటికి భారతదేశ భాగంగానే కాశ్మీరు ఉంటుందని, ప్రతిజ్ఞాపూర్వకమైన, విస్పష్టమయిన హామీని ప్రభుత్వం ఇవ్వాలని మేం కోరుతున్నాం' అన్నారు.

"ప్రభుత్వం తన స్వంత ప్రయోజనాల ఈడేర్చుకునేందుకై సాగిస్తున్న 'కృత్రిమఅత్యవసర పరిస్థితిని"చటర్జీ నిశితంగా విమర్శించారు

## సభలు-సమావేశాలు

కృష్ణాజిల్లా దివి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం సెప్టెంబరు 13 వ తేదీ వుదయం 11 గంటలకు మంటపాలలో జరుగుతుంది. సభ్యులంతా సకాలంలో హాజరు కావాలని కార్యదర్శి శ్రీ చంద్ర రామలింగయ్యగారు కోరుతున్నారు.

• • •

ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగ సంఘ కార్యవర్గ సమావేశం. 14-9 64న మధ్యాహ్నం రెండుగంటలకు హైదరాబాద్ "న్యూమైసూర్ కేఫ్"లో జరుగుతుందని శ్రీ పులిపాక సూర్యప్రకాశరావుగారు తెలుపుతున్నారు

## ఈ సంవత్సరంలో ఎగుమతులు రూ. 830 కోట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

1964 65 ఆర్థిక సంవత్సరంలో మన ఎగుమతులవల్ల రూ॥ 830-840 కోట్లు ఉండవచ్చునని స్థూలంగా అంచనా వేస్తున్నట్లు వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయిషా రాజ్య సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

1965 జనవరి నుండి మాంగనీస్ ఖనిజాన్ని వస్తుమార్పిడి ప్రాతిపదికపై విదేశాలకు ఎగుమతి చేస్తామనీ ఈ ఎగుమతులు ప్రయివేటు సంస్థలద్వారాకాక ఖనిజ-లోహవాణిజ్య సంస్థ ద్వారా జరుగుతాయని శ్రీ ఎ.డి. మణి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

వస్తుమార్పిడి ప్రాతిపదికపై ఎగుమతివల్ల మన ఎగుమతులు పెరగటంలోపాటు ఓడ రవాణా సంస్థలకు కూడా లాభదాయకమని అన్నారు.

## రెండు అంతస్థుల బస్సు ప్రమాదం

హైదరాబాద్, సెప్టెంబరు 10

రాజధానిలోని బషీర్‌బాగ్ ప్రాంతంలో రెండంతస్థులబస్సుఎడమవైపుటైరు బ్రద్దలయిన ఫలితంగా డ్రైవర్ కంట్రోలుతప్పి 50 గజాల వరకూ బ్రేకులు వేసినా ఆగకుండాపోయి, ఎదరనవున్న ఒక రిక్షాను, కొన్ని సైకిళ్ళను, రెండుకార్లను, మరో లాగుడు బండిని ఢీకొట్టింది, లాగుడుబండి మనిషికి బలమయిన గాయాలు తగిలాయి. రిక్షా పూర్తిగా ధ్వంసమయ్యింది. సైకిళ్ళు వంకర్లు తిరిగాయి, కొన్నిపాటి నష్టం కల్గింది. (వి. వి.)

---

పరేండా తహశీల్‌లో పోటీ కమ్యూనిస్టులు నిన్న ప్రారంభించిన ఆహార ఆందోళన సందర్భంగా నూటపన్నెండుమంది అరెస్టు చేయబడ్డారు.

దూడ పోయినది

1-9-64 తేదీ రాత్రి 1 సంవత్సరము 4 మాసముల కోడెదూడ పోయినది. వివరములు: బొడితల, గ్రహణమొర్రిచే ముట్టె వంగియున్నది మెల్లకన్నె కలది ఈ వివరములు కల దూడను ఆచూకి తెలిసిన వారికి తగిన బహుమతి ఇవ్వగలను.

గుళ్ళపల్లి ఉమామహేశ్వరరావు.

గూడగళ్ళు, గుడివాడ తాలూకా, కృష్ణాజిల్లా.

# వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ సెప్టెంబరు 11

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 10-9-64 అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయబడిన టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, లేక 220½ పౌనులు)

### ధాన్యం

| | | 75 కి. | 100 కి. |
|---|---|---|---|
| సంబర్లు: | విజయవాడ | రు. 35-25 | 47 00 |
| ,, | కాకినాడ | 36 00 | 48 00 |
| ,, | చిత్తూరు | 42 00 | 56 00 |
| అక్కుళ్లు: | విజయవాడ | 31 75 | 42 34 |
| ,, | తాడేపల్లిగూడెం | 32 07 | 42 76 |
| ,, | కాకినాడ | 31 25 | 41 66 |
| ,, | ఆముదాలవలస | 33 00 | 44 00 |
| సన్నకృష్ణకాటుకలు: | | | |
| | తాడేపల్లిగూడెం | 34 00 | 45 33 |
| సన్నాలు: | ఆముదాలవలస | 34 00 | 45 33 |
| మొలకొలుకులు: | నెల్లూరు | 36 20 | 48 26 |

### మిల్లు బియ్యం

| | | |
|---|---|---|
| సంబర్లు: | విజయవాడ | రు. 69 00 |
| ,, | కాకినాడ | 69 00 |
| అక్కుళ్లు: | విజయవాడ | 64 00 |
| ,, | తాడేపల్లిగూడెం | 64 00 |
| ,, | కాకినాడ | 64 00 |
| ,, | ఆముదాలవలస | 64 00 |
| సన్నకృష్ణ కాటుకలు: | | |
| ,, | తాడేపల్లిగూడెం: | 68 00 |
| సంబర్లు: | చిత్తూరు | 81 00 |
| ,, | కాకినాడ | |
| సన్నాలు: | ఆముదాలవలస | 69 00 |
| మొలకొలుకులు: | నెల్లూరు | 77 00 |

### వేరుశనగ

| | | |
|---|---|---|
| కాయలు | విజయవాడ | 94 00 |
| ,, | నంద్యాల | 96 25 |
| ,, | ఆదోని | 93 12 |
| ,, | విజయనగరం | — |
| పప్పు | విజయవాడ | 136 00 |
| ,, | నంద్యాల | 133 33 |
| ,, | ఆదోని | 130 00 |
| ,, | విజయనగరం | — |
| నూనె | విజయవాడ | 263 00 |
| ,, | నంద్యాల | 2537 0 |
| ,, | ఆదోని | 275 70 |
| ,, | విజయనగరం | 277 78 |

### అపరాలు

| | | | |
|---|---|---|---|
| కందులు: | విజయవాడ | | రు. 92 00 |
| ,, | గుంటూరు | | 90 00 |
| ,, | ఆముదాలవలస | | 92 47 |
| మినుములు: | విజయవాడ | | 69 00 |
| ,, | గుంటూరు | | 68 00 |
| ,, | ఆముదాలవలస | | 62 36 |
| పెసలు: | విజయవాడ | పాతవి | 68 00 |
| ,, | గుంటూరు | కొత్తవి | 80 00 |
| ,, | ఆముదాలవలస | | 94 62 |
| శనగలు: | విజయవాడ | | 86 00 |

### జొన్నలు

| | | |
|---|---|---|
| అనంతపురం: | తెల్లవి | 60 00 |
| నంద్యాల: | పచ్చవి | 60 50 |

### బెల్లం

| | | |
|---|---|---|
| అనకాపల్లి: | మొదటిరకం | 85 00 |
| ,, | మూడవరకం | 72 50 |
| చిత్తూరు | మొదటిరకం | 80 00 |
| ,, | మూడవరకం | 61 33 |

### జీడిపప్పు

| | | |
|---|---|---|
| మోరి: | అమెరికన్‌రకం | రు. 655 00 |
| ,, | దేశవాళీ | 659 00 |
| ,, | బద్దలు | 553 00 |
| ,, | ముక్కలు | 475 00 |

### మిర్చి

| | |
|---|---|
| జి2 ఒకటవ రకం గుంటూరు | 170 00 |
| జి రెండు 2వ రకం ,, | 160 00 |
| జి2 వర్జ రకం ,, | 170 00 |

### నెయ్యి

| | పల్నాడు | దేశవాళీ |
|---|---|---|
| గుంటూరులో | 605 00 | 615 00 |

### కొబ్బరికాయలు

| (వెయ్యింటికి ధరలు) | కొత్తవి: | పాతవి |
|---|---|---|
| విజయవాడ: | 170 00 | 230 00 |
| రాజమండ్రి | 170 00 | 210 00 |
| పాలకొల్లు | 160 00 | 215 00 |

### పసుపు

| | | |
|---|---|---|
| దుగ్గిరాలలో: | కొమ్ములు | రు. 135 50 |
| ,, | కాస్పూరు | 146 50 |
| ,, | దుంపలు | 118 00 |
| కడపలో | కొమ్ములు | 133 25 |
| ,, | దుంపలు | 119 00 |

### జనపనార

| | | |
|---|---|---|
| విజయనగరం | మొదటిరకం | 97 46 |
| | రెండవరకం | 92 20 |
| | మూడవరకం | 87 74 |
| ఆముదాలవలసలో | మొదటిరకం | 90 66 |
| | రెండవరకం | 86 66 |
| | మూడవరకం | 81 33 |



తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన మరియు పేరుగాంచిన మందు.

SAPAT & CO., BOMBAY 2.

# టెండరు నోటీసు

## నెం. 8 / 64-65

జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసు, కృష్ణా, చిలకలపూడి

ది 30—9—1964 న సాయంత్రం 4 గంటలకు ఈ దిగువ సుదహరించిన పనులకు టెండర్లు తీసుకొనబడి అదేరోజున 4-30 గంటలకు హాజరైన కంట్రాక్టర్ల సమక్షంలో తెరువబడును. టెండరు ఫారము ది 24-9-64 నుండి 26-9-64 వరకు ఆఫీసుపనిచేయు వేళలో మాత్రమే ఆయా పనులకు ఎదురుగా చూపబడిన ఖరీదునకు విక్రయ చబడును కృష్ణాజిల్లా పరిషత్‌లో రిజిష్టరైన కంట్రాక్టర్లకు మాత్రమే షెడ్యూల్సు విక్రయించబడును పనులకు ఎదురుగా చూపబడిన డిపాజిట్లును కృష్ణాజిల్లాలోని స్టేట్‌బ్యాంకు శాఖలలో అమకట్టి వచరు చలానాలను ప్రతి ఒక టెండరుకు జతపర్చవలెను. పైకము "కృష్ణాజిల్లా పరిషత్ జనరల్ ఫండ్సు"కు కట్టవలెను. తదితర రకమైన డిపాజిట్టులు తీసుకొనబడవు. ఏ ఒక్క టెండరైనను లేదా అన్ని టెండర్లు అయినను కారణము తెలుపకుండా నిరాకరించుటకు జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారికి పూర్తి అధికారము గలదు. మిగిలిన వివరములన్నియు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును

| [illegible] | పని యొక్క పేరు | [illegible] | పని పూర్తి చేయు కాలము | [illegible] | సెక్యూరిటీ డిపాజిట్టు | టెండరు షెడ్యూలు ఖరీదు |
|---|---|---|---|---|---|---|
| 1. | మాజేరునుండి చిట్టూరుపూడి మీదుగా మెటలురోడ్డు వేయుట | 25 000/- | 6 నెలలు | ఎల్. ఎస్. | 625/- | 10-20 |
| 2 | నడకుదురునుండి శ్రీకాకుళమువరకు రోడ్డు మెటలువేయుట | 25,000/- | 6 నెలలు | ,, | 625/- | 10-20 |
| 3. | నడకుదురు - దల్లపల్లిరోడ్డు కలుపుతూ రాముదుపాలెంకు మెటలు రోడ్డు వేయుట. | 25,000/- | 6 నెలలు | ,, | 625/- | 10-20 |
| 4 | లక్ష్మీపురం - చింతలమడ రోడ్డు మెటలువేయుట | 25 000/- | 6 నెలలు | ,, | 625/- | 10-20 |
| 5. | దల్లపల్లి - పెదకళ్లేపల్లిరోడ్డుకు తారురోడ్డు వేయుట | 60,000/- | 8 నెలలు | ,, | 1500/- | 10-20 |
| 6 | బందరు విజయవాడ రోడ్డునుండి శ్రీకాకుళంరోడ్డులో కొడాలినుండి శ్రీకాకుళం వరకు తారు రోడ్డు వేయుట | 60 000/- | 8 నెలలు | ,, | 1500/- | 10-20 |
| 7. | వెంట్రప్రగడ - మర్రివాడ రోడ్డు మెటలువేయుట | 30,000/- | 6 నెలలు | ,, | 750/- | 10-20 |
| 8. | ఇందుపల్లి నుండి పేమండ రోడ్డుకు మెటలువేయుట | 60 000/- | 8 నెలలు | ,, | 1500/- | 10-20 |
| 9. | ఎలమర్రునుండి పెదపారుపూడి మెటలురోడ్డువేయుట | 60 000/- | 8 నెలలు | ,, | 1500/- | 10-20 |
| 10. | ముదునూరు - పెదపారుపూడి రోడ్డు మెటలు వేయుట | 56,000/- | 8 నెలలు | ,, | 1400/- | 10-20 |
| 11. | మచిలీపట్నం - విజయవాడ రోడ్డు 22/4 మై. నుండి మంటాడ చోరగుడి కలుపు రోడ్డుకు మెటలు వేయుట | 43,000/- | 6 నెలలు | ,, | 1075/- | 10-20 |
| 12. | శ్రీ రంగాపురంమీదుగా చోరగుడి, లంకపల్లి రోడ్డు 10/2 నుండి 11/2 వరకు మెటలువేయుట | 60,000/- | 8 నెలలు | ,, | 1500/- | 10-20 |
| 13. | దేవరపల్లి నుండి బలూరురోడ్డు 7/5 నుండి 8/3 వరకు మెటలు రోడ్డు వేయుట | 60 000/- | 8 నెలలు | ,, | 1500/- | 10-20 |
| 14. | కూడేరునుండి ఆయినపూడి రోడ్డుకు మెటలువేయుట | 20,000/- | 6 నెలలు | ,, | 500/- | 5-10 |
| 15. | గురజాడమీదుగా పుయ్యూరు-మొంటాడ రోడ్డుకు మెటలువేయుట | 60,000/- | 8 నెలల | ,, | 1500/- | 10-20 |
| 16 | బనిరాజుపాలెంమీదుగా వల్లూరుపల్లినుండి ఈస్టుబొంకు కెనాలు వరకు మెటలువేయుట | 60 000/- | 6 నెలలు | ,, | 1500/- | 10-20 |
| 17. | అగిరిపల్లిమీదుగా వీరంకిలాకునుండి బి. ఎస్. కె రోడ్డు వరకు మెటలు రోడ్డు వెడల్పుచేయుట | 40,000/- | 6 నెలలు | ,, | 1000/- | 10-20 |
| 18. | పెనమకూరు నుండి చాగంటిపాడు వరకు మెటలురోడ్డు వేయుట | 50,000/- | 8 నెలలు | ,, | 1250/- | 10-20 |
| 19. | బి. ఎస్. కె రోడ్డునుండి పెనుమత్సవరకు మెటలు వేయుటకు | 30,000/- | 6 నెలలు | ,, | 750/- | 10-20 |
| 20. | గండిగుంటమీదుగా 25/2 మైలు ఎమొ వి. రోడ్డునుండి వి. బి. టి. రోడ్డుకు మెటలు వేయుట | 30,000/- | 6 నెలలు | ,, | 750/- | 10-20 |
| 21. | ముదునూరునుండి కాయపురంవరకు మెటలు వేయుటకు | 60,000/- | 8 నెలలు | ,, | 1500/- | 10-20 |
| 22. | వీరంకిలాకునుండి బందరుకాలువ మీదుగా కొల్లంకవరకు మెటలు వేయుట | 50,000/- | 8 నెలలు | ,, | 1250/- | 10-20 |
| 23 | కాటూరునుండి రాజుపేటవరకు మెటలురోడ్డు వేయుటకు | 30 000/- | 6 నెలలు | ,, | 750/- | 10-20 |
| 24. | కాటూరునుండి మానికొండవరకు మెటలురోడ్డు వేయుటకు | 30 000/- | ,, | ,, | 750/- | 10-20 |
| 25. | కంకిపాడునుండి రొయ్యూరు రోడ్డును మెటలుచే వెడల్పుచేయుటకు | 40,000/- | ,, | ,, | 1000/- | 10-20 |
| 26. | కొనతనపాడునుండి ప్రొద్దుటూరు 1/3 నుండి 1/0+330 అ॥ వరకు మెటలురోడ్డు వేయుటకు | 25,000/- | 6 నెలలు | ,, | 625/- | 10-20 |
| 27. | పొట్లపాడుమీదుగా ఎ బి. టి రోడ్డునుండి కుందేరు మాలపల్లి వరకు మెటలు వేయుట | 20 000/- | 6 నెలలు | ,, | 500/- | 5-10 |
| 28. | మేదూరునుండి దూళిపూడిపాలెంవరకు మెటలు వేయుట | 30,000/- | ,, | ,, | 750/- | 10-20 |
| 29. | పెద ఓగిరాలనుండి బందరు కాలువమీదుగా వల్లూరుపాలెం ఫ్యాక్టరీవరకు మెటలు వేయుట | 25,000/- | 6 నెలలు | ,, | 625/- | 10-20 |
| 30. | 0/6 నుండి 1/6 మైలు పెనమకూరురోడ్డునుండి గరికిపర్రువరకు మెటలు వేయుట | 20,000/- | 6 నెలలు | ,, | 500/- | 5-10 |
| 31 | హనుమంతపురంనుండి ముక్కపూడివరకు మెటలు వేయుట | 20,000/- | , | ,, | 500/- | 5-10 |

(సం.) జి. సుబ్బారావు,

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,

జిల్లా పరిషత్ కృష్ణా, చిలకలపూడి.

# రేడియో

ఆదివారం, సెప్టెంబరు 13

శక 1886 ★ భాద్రపద 22

### విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంగీత శిక్షణ: 7-30 అమరవాణి: 7-45 సుబద్ధ సంగీత్: 8-00 ఆం. వా: 8-15 ప్రాంజలి; 8-30 పాలవెల్లి; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 నాదస్వరం: 1-00 రంగవల్లి, 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

3-00 హై రిలే; 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్థుల కార్యక్రమం: 7-00 తె. వా. 7-15 గ్రామస్థులకు: 7-30 ఫిల్మ్ సంగీతం: 7-45 వయొలిన్: 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం: 9-30 వాద్య పరిచయం: 9-45 లలిత సంగీతం, 10-00 నాదస్వరం: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

### హైదరాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 ఆం వా: 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా: 7-15 సంకీర్తనం: 7-30 అమరవాణి, 7-45 వయొలిన్, 8-00 ఆం. వా: 8-15 లలిత సంగీతం: 8-30 మరాటీ శ్రోతలకు, 9-00 బచ్చోం కేలియే: 9-30 కన్నడ శ్రోతలకు: 10-00 సర్గం: 11-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 చిత్రజగత్: 1-00 రంగవల్లి 1-40 హిం వా: 1-50 తె వా. 2-00 వాతావరణ సూచన. ప్రాదేశిక్ సుగంసంగీత్: 2-10 ఉ వా: 2-20 బాలవినోదం: 3-00 అలెగ్జాండర్-నాటిక, 4-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 హై. బి. వలె: 7-00 తె వా. 7-15 హై ఎ. వలె 7-30 నగరవాణి 7-45 హై బి వలె: 8-10 విరామ సంగీతం: 8-15 చిత్రసీమ: 8-45 ప్రసంగం (ఉర్దూ): 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం. వా: 9-15 ఉ వా. 9-30 వయొలిన్, 9-45 నవరస్: 10-35 సమాప్తి - జన గణ మన.

### హైదరాబాద్ - బి

### కడప

265.1 మీ (1130 కిలోసై)

### విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై ఎ.వలె: 7-45 సమాప్తి.

49 02 మీ (6120 కిలోసై)

6 30 హై. ఎ. వలె: 7-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

8-00 హై. ఎ. వలె: 8-30 వీణ: 9-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె, 2-10 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి, 2-30 హై ఎ. వలె, 4-00 సమాప్తి

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె వా. 7-15 గ్రామస్థులకు, 7-30 వాద్యగోష్ఠి 8-00 హై ఎ వలె: 8-45 వయొలిన్ యుగళం 8-55 హై. ఎ. వలె, 9-15 ఆంగ్లమున, 9-30 సంగీతామృతం: 10-30 హై ఎ వలె: 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన.

### మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

6-40 ఆం. వా: 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి 7-30 వేణువు: 8-00 ఆం వా. 8-10 మ ఎ. వలె, 8-15 ప్రసార సమాప్తి.

211.3 మీ 1420 కిలోసై

41.90 మీ. 7160 కిలోసై

మధ్యాహ్నం: 10-45 ఆటవిడుపు 11-30 కళారంగం. 12 00 హుషామిలీ: 12-30 సూర్యకాంతి: 1-00 వాద్యగోష్ఠి: 1-30 ఆం. వా 1-40 గీతమంజరి, 1-50 తె వా: 2-00 మధుర గీతం: 2 00 తిరుచ్చివలె, 4-00 ప్రసార సమాప్తి.

211 3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం, 6-00 ఆం. వా, 6-05 మ. ఎ. వలె 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్యవార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ-తమిళం, 6-35 వళని విజయలక్ష్మి, 7-00 తె. వా: 7-15 క్లారినెట్ 7-30 తి. రిలే 7-45 మ. ఎ. వలె, 8-30 వీణ: 8-50 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా, 9-15 ఆంగ్లమున, 9-30 పాశ్చాత్య సంగీతం: 10-35 సమాప్తి - జన గణ మన.

# ఆంధ్ర నుండి బయటికి బియ్యం ఎగుమతులు

## ధారాప్రవాహంగా సాగుతున్నవని శ్రీ బలరామిరెడ్డి

మద్రాసు సెప్టెంబరు 10

ఆంధ్రప్రదేశ్‌నుంచి మద్రాసు, మైసూరు కేరళలకు నిర్ణీతమైన రేట ప్రకారం బియ్యం సక్రమంగా సరపరా కావడానికై దక్షిణ ప్రాంతంలోని ప్రభుత్వాలమధ్య ఏర్పాట్లు జరగడం మంచిదని ఆంధ్రప్రదేశ్ ఆహారశాఖ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నేడిక్కడ అన్నారు.

హైదరాబాదునుంచి చిత్తూరు వెడుతూ శ్రీ రెడ్డి ఇక్కడికి వచ్చినప్పుడు పత్రికా విలేకరులతో ఇలా అన్నారు:

"సెప్టెంబరు 1 నుంచి రోజూ 130 వేగన్ల బియ్యం ఆంధ్ర నుంచి మద్రాసుకి ధారాప్రవాహంగా రవాణా అవుతూంది. మరి మద్రాసులో ఇప్పుడు బియ్యం కొరత ఏలా వచ్చిందో ఆశ్చర్యమే."

బహుశా మద్రాసులోకన్న మైసూరు, కేరళలలో ధరలు హెచ్చుగా వున్నాయి అందుచేత ఆ రాష్ట్రాల వర్తకులు వుత్పత్తిదారులనుంచీ, మిల్లర్లనుంచీ, వర్తకులనుంచీ సరాసరి కొనేటందుకు అవకాశాలున్నాయి ప్రస్తుత నిబంధనల ప్రకారం ఆ ప్రాంతపు వర్తకులెవరికైనా వారు అమ్ముకోవచ్చు ఫలానావారికే అమ్మండని నిర్బంధించలేము. అందుచేత జోన్‌లోని ప్రభుత్వాలు ధాన్యం రవాణా విషయమై ప్రభుత్వస్థాయిలో నిర్ణయాలు తీసుకోవడానికి కేంద్రంచేత వొప్పించాలి.

ఆంధ్రనుంచి రోడ్లమీదుగా బియ్యం రవాణా కావడం పెద్ద పీనగా వుంది. ఆ రవాణాను కంట్రోలు చేయడం కష్టం కావడమేకాదు ఆ విధంగా పైకి పోతున్న బియ్యంమీద అస్మకంపన్ను కూడా పోతూంది.

సరిహద్దులో చెక్‌పోస్టులు నెలకొల్పి రవాణా అవుతున్న సరుకును పరిశీలించడమూ, ధాన్యం, బియ్యం తమవద్ద ఎంతవున్నదీ ప్రకటించాలన్న ఆదేశాలక్రింద ప్రకటితం కాని సరుకును స్వాధీనం చేసుకోవడమూ మద్రాసు ప్రభుత్వం చేయవలసినవని

ఆంధ్రప్రదేశ్ వచ్చే "రెండు నెలలలో మూడు రాష్ట్రాలకూ మొత్తం 80 వేల టన్నుల బియ్యం సరపరా చేయడానికి ఒప్పుకొంది. దానిలో మైసూరుకు 16 వేల టన్నుల ముతక బియ్యం పంపుతుంది, 10 వేల టన్నులు మద్రాసునగరానికి పంపుతుంది. మిగతా 54 వేల టన్నులూ ఉప్పుడు బియ్యం. అదిమూడు రాష్ట్రాలకీ కలిసిన మొత్తం, బియ్యం నిరాటంకంగా ఎగుమతి కావడానికి మా ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తుంది."

# ఢిల్లీలో త్రాగే నీటిలో మురికి పదార్థాలు

## ఆరోగ్యశాఖామంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ఢిల్లీలో పౌరులు త్రాగే మంచినీటిలో మురికి పదార్థాలు చేరి, నీరు విషపూరితమౌతున్నందున, కాచి వడగట్టిన నీటిని మాత్రమే వాడుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి సుశీలా నయ్యర్ నేడు రాజ్యసభలో ఒక ప్రకటన చేశారు.

# కంప్యూటర్ల రాకకు భీమా ఉద్యోగుల తీవ్ర ఆందోళన

ఇండూరు, సెప్టెంబరు 9

జీవిత భీమా కార్పొరేషను పునర్నిర్మాణ పథకాలలో భాగంగా ఎలక్ట్రానిక్ కంప్యూటర్లను (విద్యుత్తుతో పనిచేసే గణక యంత్రాలు) ఆఫీసులలో ప్రవేశ పెడుతున్నందుకు అసమ్మతిగా అఖిలభారత భీమా వుద్యోగుల సంఘం సెప్టెంబరు 11 నుండి దేశవ్యాప్త వుద్యమం ప్రారంభిస్తుందని సంఘ సహాయ కార్యదర్శి శ్రీ పి. పి. పాటిల్ నిన్న యిక్కడ ప్రకటించారు.

సెప్టెంబరు 28 న తమ సంఘం అఖిల భారత డిమాండ్స్ దినోత్సవం జరుపుతుందని ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు. డిసెంబరునాటికి భీమా కార్పొరేషనులోని 3, 4 తరగతి వుద్యోగుల కోరికలు నెరవేర్చక పోతే వారు సమ్మె చేయవచ్చునని ఆయన అన్నారు. ఆ రెండు తరగతుల వుద్యోగులూ దేశం మొత్తంమీద 42 వేల మంది వున్నారు అని ఆయన చెప్పారు.

కార్పొరేషను కంప్యూటర్లను ప్రవేశపెడితే 3 4 తరగతులకు చెందిన 39 వేల మంది వుద్యోగులు వుద్యోగాలు పోగొట్టుకొంటారని శ్రీ పాటిల్ అన్నారు.

# దక్షిణాఫ్రికా సరుకుల బహిష్కరణ

## బ్రిటిష్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నిర్ణయం

బ్లాక్‌పూల్, సెప్టెంబరు 9

దక్షిణాఫ్రికా సరుకులను బహిష్కరించడానికి 80 లక్షల సభ్యత్వం గల బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నేడు తీర్మానించింది

వర్ణ వివక్ష విధానాలను సాగిస్తున్న దక్షిణాఫ్రికాపై ఆర్థిక బహిష్కరణ అమలు జరపాలని ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానాన్ని ప్రపంచంలో సంపన్నులైన కార్మికులంతా పాటించాలి. దక్షిణాఫ్రికా సరుకులను ముట్టుకోవడానికి నిరాకరించాలని బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

ఈ తీర్మానాన్ని అమాల్గమేటెడ్ ఇంజనీరింగ్ యూనియన్ కార్యవర్గం తరపున జాన్ బాయిడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మహాసభలో ప్రతిపాదించారు.

దక్షిణాఫ్రికా సరుకులను బహిష్కరించాలన్నదే బ్రిటిష్ కార్మికవర్గ అభిమతమైన పక్షంలో, తమ కార్మిక సంఘానికి చెందిన కార్మికులెవ్వరూ వాటిని ముట్టుకోబోరని బ్రిటిష్ రవాణా కార్మికసంఘ నాయకుడు ఫ్రాంక్ కజిన్స్ మహాసభలో ప్రకటించారు.

స్పెయిన్‌తో ఆయుధాల వ్యాపారం సాగించడానికి ప్రయత్నిస్తున్న బ్రిటిషుప్రభుత్వ చర్యను ఈ తీర్మానంలో తీవ్రంగా నిరసించారు.

దక్షిణాఫ్రికాపై బ్రిటిషు ప్రభుత్వం దౌత్య, ఆర్థిక, ఆయుధ బహిష్కరణను గట్టిగా అమలు జరపాలని ఈ తీర్మానంలో డిమాండ్ చేశారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం తన వర్ణ వివక్ష విధానాలను స్వస్తి చెప్పేటంతవరకు, అంతర్జాతీయ కార్మికవర్గం దక్షిణాఫ్రికా సరుకులను ఓడలనుంచి దింపడానికి, ఎత్తడానికి నిరాకరించేటట్టు చూపటానికి బ్రిటిష్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ తనకుగల పలుకుబడినంతా వినియోగించాలని ఈ తీర్మానంలో ఆదేశించారు.

# ప్రజాస్వామిక సోషలిజం లక్ష్యాన్ని కాంగ్రెస్ విడనాడరాదు

## శ్రీ కామరాజ్ ఉద్ఘాటన

అంబాలా, సెప్టెంబరు 9

స్వార్థపరవర్గాలు ఎంత వ్యతిరేకించినప్పటికీ తన లక్ష్యమైన ప్రజాస్వామిక సోషలిజాన్ని కాంగ్రెస్ విడనాడరాదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ చెప్పారు.

నేడిక్కడ జరిగిన గొప్పబహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ కామరాజ్ ఇంకా ఇలా అన్నారు. 'సమాజంలో అట్టడుగున పడివున్న అసంఖ్యాక ప్రజానీకం గడుపుతున్న బాధామయ జీవితాన్ని ధనాఢ్య వర్గాలు గుర్తించకపోవడం దురదృష్టకరం

దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతంత్ర్యం అర్థరహితం ధనికులు పేదలపట్ల ఉదారంగా వ్యవహరించాలి దేశంలోని సంపద, దేశంలోని అన్ని వర్గాలకూ మధ్య సక్రమంగా పంపిణీ జరగడం న్యాయం" అని అన్నారు.

మహాత్మాగాంధీ, జవహర్లాల్ నెహ్రూలు తమ జీవితకాలం కృషిచేసిన మతరహిత లక్ష్యానికి ప్రజానీకం పునరంకితం కావాలని ఆయన పిలుపిచ్చారు.

దీనికిముందు పంజాబ్ ముఖ్యమంత్రి రామకిషన్ శ్రీ కామరాజ్‌కు స్వాగతం చెబుతూ ఆయన దేశానికి చేసిన సేవను వివరించారు.

శ్రీ కామరాజ్ నాయకత్వంలో దేశం నేడెదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించుకోగలదన్న ఆశాభావాన్ని వ్యక్తీకరించారు.

### కంట్రోళ్ళ తొలగింపు

కంట్రోళ్ళ తొలగింపు పేద ప్రజానీకానికి గాక ధనాఢ్యవర్గాలకు మాత్రమే తోడ్పడుతుందని శ్రీ కామరాజ్ చండీగఢ్‌లో కాంగ్రెసు శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

కంట్రోళ్ళ తొలగింపువల్ల అదనంగా మరికొంత ధాన్యం మార్కెట్టులోకి రావచ్చునని అయితే ధరలు మాత్రం పెరిగి పోగలవని ఆయన అన్నారు

"ఆహారధాన్యాల ధరలను మనం నిర్ణయించాలనుకొన్నప్పుడు ఆహారధాన్యాల దొంగ నిల్వలకు ఇది తోడ్పడుతుందని మన విమర్శకులు చెప్ప సాహసిస్తున్నారు. మనం వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలకు ద్విగుణీకృత కృషిచేయాలి. ఆహారధాన్యాల విషయంలో దేశాన్ని స్వయంపోషకం చేయాలి

ఒకే లక్ష్యమూ, ఒకే ఆశయమూ నేడు కాంగ్రెసు ముందున్నది. శాంతియుతంగా ప్రజాస్వామిక సోషలిజాన్ని స్థాపించడమే ఈలక్ష్యం సంయుక్త కృషిద్వారా ఈ లక్ష్యాన్ని మనం సాధించగలం. సోషలిజంవైపు దేశం పురోగమించడానికి ఉన్న చిక్కులను పరిష్కరించేందుకు మనం సమర్థులం గావాలిఅన్నారు

ప్రతి పక్షాలను గురించి ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఏ కొద్దిగా విఫలమైనప్పటికీ ప్రతిపక్ష పార్టీలు దానిని తమ స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకోడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ఇక్కడా, అక్కడా చిన్నపాటి వైఫల్యాలున్నప్పటికీ, మొత్తంమీద చూస్తే దేశం గొప్ప అభివృద్ధిని సాధించిందన్నారు.

శ్రీ నెహ్రూ ప్రోత్సహించిన పంచవర్ష ప్రణాళికలద్వారా దేశం ముందుకు పోగలదని ఆయన అన్నారు.

తమ విభేదాలన్నింటినీ విడనాడి, సమైక్యంగా దేశాభ్యుదయానికి తోడ్పడవలసినదిగా ఆయన కాంగ్రెసువారికి విజ్ఞప్తి చేశారు.

రామకిషన్ మంత్రివర్గానికి, పంజాబ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి విభేదాలున్నాయన్న విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మంత్రివర్గానికి పూర్తి సహకారం యివ్వగలదని తాను విశ్వసిస్తున్నానన్నారు.

పానిపట్, సద్నూర్‌లో జరిగిన సభలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ నేడు దేశంలో ప్రజాస్వామిక సోషలిజాన్ని నెలకొల్పడానికి, స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగాలకంటే ఇనుమిక్కిలిగా నేడు త్యాగాలు చేయడానికి దేశ ప్రజలు సంసిద్ధులుగావాలని చెప్పారు.

# లాటరీల నిర్వహణకు కేంద్ర ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

లాటరీలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకోవలసి దిగా కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇచ్చినట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి శ్రీ జె. యల్. హాథీ లోక్ సభలో వెల్లడించారు.

# బియ్యం, గోధుమల మండలాలవిషయమై సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

రాష్ట్ర ముఖ్యమంత్రులతో సంప్రదింపులు జరిపిన తదుపరి అక్టోబరు-నవంబరు మాసంలో బియ్యం మండలాల భవిష్యత్తుపై నిర్ణయం చేయగలమని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్ సభలో అన్నారు.

వచ్చే పంటలకాలంలో నూతన పద్ధతులను అమలుపరచేందుకు వీలుగా ఫిబ్రవరి మార్చి నెలలలో గోధుమల మండలాల విషయం నిర్ణయం తీసుకోబడుతుందని ఆయన అన్నారు

ఈ మధ్యకాలంలో మండలాలను రద్దుచేయటం వీలుపడదు అని తాను పలుమార్లు వివరించానని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. లోక్ సభలో ఆహార పరిస్థితిపై జరిగినచర్చకు సమాధానమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

# సింగపూర్‌కు బ్రిటిష్ నౌకలు

లండన్, సెప్టెంబరు 11

మాల్టానుండి సింగపూర్‌కు నాల్గు బ్రిటిష్ నావలు బయలుదేరినట్లు రక్షణమంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

**Account Test Andhrapradesh**

Executive Otticers, Parts I, II. P W D, Zillaparishad & Headmasters Postal Tution Offered. Apply for free prospectus

ACCOUNT TEST INSTITUTE,
P B. No 760 MADRAS 8



ప్రతినెల మకాం చేయు స్థలములు

| స్థలం. | తేదీ | వేళలు | అడ్రస్. |
|---|---|---|---|
| నెల్లూరు | 6 | ఉ. 9 నుండి 12<br>సా 3 నుండి 5 | అజంతాహోటల్,<br>ట్రంక్ రోడ్ |
| తెనాలి | 12 | ఉ. 9 నుండి 12 | కన్యకా పరమేశ్వరి సత్రం |
| చీరాల | 13 | ఉ. 9 నుండి 12 | రాజ్‌మహల్ లాడ్జ్,<br>రైల్వేస్టేషన్‌వద్ద |
| గుంటూరు | 14 | ఉ. 9 నుండి 12 | మెడికల్‌స్టోర్సు కొత్తపేట |
| విజయవాడ | 15 | ఉ. 9 నుండి 12<br>సా. 3 నుండి 5 | వెల్‌కం హోటల్,<br>గాంధీనగరం. |
| రాజమండ్రి | 16 | ఉ. 9 నుండి 12<br>సా. 3 నుండి 5 | ఈశ్వరదాస్ & కో:<br>ఇన్నీస్‌పేట |
| చిత్తూరు | 30 | ఉ. 9 నుండి 12 | ఓరియంటల్ లాడ్జ్, హైరోడ్ |
| తిరుపతి | 30 | సా. 3 నుండి 5 | డాక్టర్ ఆర్. గోపీనాథ్,<br>28 గంగుండ్ర మంటపంవీధి. |

జమ్మి వెంకట రమణయ్య & సన్స్,

"మహేంద్ర నివాస్"

కార్మిక సంక్షేమ కేంద్రంవద్ద, వివేక్‌నగర్,
ముషీరాబాద్ పోస్టు, చిక్కడ్‌పల్లి,
హైదరాబాద్ - 20 (ఆ. ప్ర.)
బ్రాంచి ఓరుగంటివారి వీధి, విజయనగరం.

GUIDE TO CURRENT DEVELOPMENTS

*V. I. LENIN:*

| | | |
|---|---|---|
| 'Left Wing' Communism · An Infantile Disorder | pp 123. | Rs 0 37 |
| Imperialism the Highest Stage of Capitalism | pp 212 | Rs. 0 25 |
| Against Liquidationism | pp 413, | Rs. 1.37 |
| On Peaceful Co-existence | pp 256, | Rs. 0.44 |
| The National Liberation Movement in the East | pp 348, | Rs. 1.12 |
| On the International Working Class and the Communist Movement | pp 422, | Rs 1 37 |
| *N S. KHRUSHCHOV:* | | |
| Socialism and Communism | pp 176, | Rs 0 20 |
| The Revolutionary Working Class and the Communist Movement | pp 112, | Rs 0.20 |
| Imperialism—Enemy of the People, Enemy of Peace | pp 125, | Rs 0 15 |
| To Avert war, Our Prime Task | pp 175, | Rs. 0.20 |
| The National Liberation Movement | pp 96, | Rs. 0.10 |
| On the Struggle of the CPSU for the Unity of the International Communist Movement. M. Suslov | pp 110, | Rs. 0.12 |
| Leninism Shows the Way Forward: Y V Andropov | pp 23. | Rs 0 10 |
| Lenin's Principles and Standards of Party Life: L. Slepov | pp 66, | Rs. 0.20 |
| Proletarian Internationalism is the Banner of the Working People of all Countries and Continents | pp 40, | Rs. 0 10 |
| Certain Aspects of the Inner Life of the Communist Party of China | pp 24, | Rs. 0 10 |
| Articles and Speeches: Ajoy Ghosh | pp 304, | Rs. 1.50 |
| *MANUALS AND TEXT BOOKS:* | | |
| Fundamentals of Marxism - Leninism | pp 735, | Rs 2 44 |
| Marxist Philosophy: V. Afanasyev | pp 393, | Rs. 1.75 |
| Fundamentals of Political Economy P Nikitin | pp 403, | Rs. 1.75 |
| History of the Communist Party of the Soviet Union | pp 763, | Rs. 3 19 |

Postage Extra

*Order from your Bookseller or from:*

VISALAANDHRA PUBLISHING HOUSE,
*P O. Machavaram, Vijayawada-4*

VISALAANDHRA BOOK HOUSE,
*Sultan Bazar, Hyderabad.*

ADMARK-64

సంపాదకవర్గం కార్యదర్శి రాజగోపాలరావు (అధ్యక్షుడు) ఏటుకూరు బలరామమూర్తి, తమ్మిన వెంకటరామయ్య. విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కార్యదర్శి రాజగోపాలరావు స్వతంత్ర అప్ప ప్రింటర్స్, విజయవాడ-4.